# పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయండి

## ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి రాప్తాడు పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశించారు. సీఎం బందోబస్తు విధులకు విచ్చేసిన పోలీసు అధికారులతో ఎస్పీ రాప్తాడు పోలీసు స్టేషన్ సమీపంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. హెలీప్యాడ్, సభా స్థలి, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్, తదితర విధులలో ఏమి చేయాలో ఏమి చేయకూడదో పలు సూచనలు



చేశారు. సీఎం జిల్లా పర్యటన ప్రశాంతంగా ముగిసేలా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈసమావేశంలో అనంతపురం, కడప, చిత్తూరు, నంద్యాల జిల్లాల అదనపు ఎస్పీలు ఆర్ విజయభాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఎస్ లక్ష్మినారాయణరెడ్డి, కృష్ణారావు, నాగేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, పలువురు డీఎస్పీలు, సి.ఐ లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


17 వ వసంతంలోకి

సూర్య

నేటి దినపత్రిక

అనంతపురం | శ్రీ సత్యసాయి

ఆదివారం | 18 ఫిబ్రవరి 2024 | పేజీలు 11


# గృహోపదారులపై మోయలేని పన్నుల భారం !




**మున్సిపాలిటీల్లో గృహోపదారులపై ఆస్తి పన్నును పెంచుతూ మోయలేని భారాన్ని మోపుతోంది. బాదుడే బాదుడు అన్న నినాదాన్ని అక్షరాల నిజం చేస్తూ నిర్దాక్షిణ్యంగా అమలు చేస్తుండడంతో పట్టణ ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఆ చేత్తో ఇచ్చి ఈ చేత్తో లాక్కుంటున్నా రంటే ఇదేనేమో అంటూ పట్టణవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్త పన్ను నీటి పన్నుతో ఇప్పటికే తలడిల్లు పోతున్న ప్రజానీకానికి ఆస్తి పన్ను ఏకంగా 15% పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుంది.**

ధర్మవరం మేజర్ న్యూస్



- ధర్మవరం మునిసిపాలిటీలో భారీగా పెరగనున్న ఆస్తి పన్ను
- 15% పెంచుతూ ప్రభుత్వం తీర్మానం..
- మున్సిపాలిటీలో రూ.8 కోట్ల నుంచి 9.20 కోట్లకు పెరుగుదల
- రూ.1.20 కోట్లు అదనపు భారం పడనున్న వైనం..
- ఏప్రిల్‌ఒకటి నుంచి పెరిగిన పన్ను అమల్లోకి..
- ఎన్నికలవేళ వ్యతిరేకత ఉన్న పట్టించుకోని ప్రభుత్వం


02 పేజీలో




# పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

సాధారణ ఎన్నికలు నేపథ్యంలో అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో ఏర్పాటు చేసే స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ కేంద్రాల్లో ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాధారణ ఎన్నికలు నేపథ్యంలో అనంతపురం నగరం లోని జేఎన్టీయూలో ఏర్పాటు చేసే స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పరిశీలిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జేఎన్టీయూలోని స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందుగానే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన అన్ని రకాల సౌక ర్యాలను కల్పించాలన్నారు. జేఎన్టీయూలోకి బస్సులు, వాహనాల రాకపోకలు, పార్కింగ్, బ్యారి కేడ్ ల ఏర్పాటు జాగ్రత్తగా చేపట్టాల న్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ జీ.వెంకటేష్, ఆర్అండబి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రవీంద్ర, ఎన్నికల అధికారులు, జేఎన్టీయూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

- 50 నియోజకవర్గాల నుంచి తరలిరానున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు

## రాష్ట్ర ప్రజల దశ, దిశ మార్చేలా

# రాప్తాడు సిద్ధం సభ

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**

రాప్తాడులో వైసీపీ నిర్వహిస్తున్న సిద్ధం సభ రాష్ట్ర ప్రజల దశ, దిశ మార్చేలా ఉంటుం దని, ఈ సభ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలందరికి సందేశం ఇవ్వను న్నారని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి పేర్కొన్నారు. శనివారం రాప్తాడు సిద్ధం సభ వద్ద ఆయన జిల్లా మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, వైసీపీ జిల్లా నాయకులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో రెండు చోట్ల జరిగిన సిద్ధం సభకు, రాప్తాడులో జరిగే సిద్ధం సభకు చాలా తేడా ఉందన్నారు. ఈ సభలో ముఖ్య మంత్రి ప్రధానంగా ఎన్నికలు, వైసీపీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపేలా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రసంగం ఉంటుందన్నారు. ఈ సభ విజయవం తం తరువాత రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడైనా అవకాశం ఉందన్నారు. వైసీపీ క్యాడెర్ అంతా ఎన్నికలను ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. గత నాలుగున్నర ఏళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రధాన అజెండాగా ముందుకు వెళ్లి ఎన్నికల్లో ఎదుర్కోంటామని తెలిపారు. చంద్రబాబు తన హయంలో ప్రజలకు ఏమి మేలు చేశారం, ఏ పథకం ప్రవేశారో చెప్పే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. రాప్తాడు సిద్ధం సభకు రాయలసీమ జిల్లా వ్యాప్తంగా నాలుగు జిల్లాలల నుంచి లక్షలాది మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరానున్నారని తెలిపారు. సభకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోరంట్ల మాధవ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వేశరరెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగరంలో ముస్లింల భారీ ర్యాలీ

- సల్మాన్ అజహారీని విడుదల చేయాలని డిమాండ్
- ముస్లింలు ఐక్యత చాటుతామని పిలుపు


08






## ఉత్తమ వాలంటీర్‌గా యాటప్పగారి వెంకటేష్

**ఉరవకొండ, మేజర్‌న్యూస్ :** తనకు ఇచ్చిన విధులను సక్రంగా నిర్వహిస్తూ తన వార్డుతో పాటు పలువురి మన్ననలు పొందిన యాటప్పగారి వెంకటేష్‌ను ఉత్తమ వలంటేరీగా ప్రకటించారు.మండలంలోని ఆమిద్యాల గ్రామంలోని సచివాలయంలో నిర్వహించిన వలంటీర్ల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైసీపీ నాయకుడు తేజోనాథ్ వలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. వలంటీర్లు తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించి, అటు ప్రభుత్వానికి ఇటు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్క ప్రభుత్వ పథకాన్ని ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత వలంటీర్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువనాయుడు వై.ఉదయ్‌కుమార్,సర్పంచ్ శ్రీరాములు, పంచయాతీ సెక్రెటరీ మహబుబ్ భాషాలతో పాలు సచివాలయ ఉద్యోగులు, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కేశవరెడ్డి ఔదార్యం



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :**మండలం పరిధిలో ని కల్లూరు ఆర్‌ఎస్ గ్రామంలో నివాసముం టున్న యక్కలూరి ఎల్లప్ప కుమార్తె చిన్ని వివాహానికి ?10000 ఆర్థిక సహాయన్ని అందజేసిన కేశవరెడ్డి. అలాగే తిమ్మంపేట గ్రామంలో నివాసం ఉంటున్న ఉమాదేవి, నారాయణస్వామి కుమార్తె మణి కుమారి వివాహానికి 10,000 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే జమ్మల దిన్నె గ్రామం లో నివాసం ఉంటున్న నారాయణస్వామి భార్య మరణించిన విషయం తెలుసు కొని వారి కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం అందజేసిన ముంటిమడుగు కేశవరెడ్డి. ఈ సందర్భం గా శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లా డుతూ.. నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోష కరం వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాండు,మాజీ చెరువు ప్రెసిడెంట్ జమ్మలదిన్నె రాంభూపాల్ రెడ్డి, జమ్మలదిన్నె నాగార్జున, కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు శ్రీ గుంటికింద సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో అన్నదానం



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోటంక గ్రామం నందు వెలిసిన శ్రీ గుంటి కింద సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవం ,శ్రావణమాసం రెండవ ఆదివారం సందర్భంగా జిల్లా నలమూలల నుండి వచ్చిన భక్తులకు గార్లదిన్నె కీ?తే? వై.వెంకటరెడ్డి రిటైర్డ్ టీచర్ జ్ఞాపకార్థం భార్య డి. వెంకటసుబ్బమ్మ కుమారులు కొండారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనంతపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ వై నారాయణరెడ్డి అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

### -ఉమ్మడి గురుప్రసాద్ రెడ్డి, జైగురు రామకృష్ణారెడ్డి అనాథ పిల్లలను ఆదుకోండి అని పిలుపు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని34 వార్డ్ లో నివసించే షేక్ మహబూబ్ బాషా,షేక్ నజియా ఐదవ తరగతి చదువుతున్న పిల్లలు గత తొమ్మిది సంవత్సరాల క్రితం అనారోగ్యంతో తండ్రి మరణించాడు. సంవత్సరం క్రితం అనారోగ్యంతో తల్లి కూడా మరణించడంతో పిల్లల అమ్మమ్మ అయినా షేక్ బీబీ జాన్ పోషిస్తున్నారు. వారి అమ్మమ్మ కూడా చాలా పేదరికం తో జీవిస్తూ చిన్న కిరాణా కొట్టు తో జీవనం సాగిస్తున్నారు. ఈ విషయం టిడిపి నాయకుడు ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ చైర్మన్ ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి, జై గురు రామకృష్ణారెడ్డి ,కౌన్సలర్ జింక లక్ష్మీదేవి దృష్టికి రావడంతో వారు స్పందిస్తూ ట్రస్ట్ చైర్మన్ ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి 5వేలు, జై గురు రామకృష్ణారెడ్డి 2 వేలు మొత్తం 7 వేలు రూపాయలు ఆర్థిక సాయంగా శనివారం వారి ఇంటి వద్దకే వెళ్లి పిల్లల అమ్మమ్మకి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు నాగేశ్వర్ రెడ్డి,ట్రస్ట్ సభ్యు లు హుస్సేన్ భాష, రంగనాయకులు గంపిరెడ్డి మహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## జాతీయ కౌన్సిల్ సమావేశానికి జంగం రెడ్డి అంకాల రెడ్డి, ప్రతాప్ రెడ్డి హాజరు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో 17,18 వ తేదీలలో ప్రగతి మైదానంలోని భారత మండపంలో జాతీయ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం లో రానున్న ఎన్నికల్లో మూడోసారి అధికారంలోకి రావడానికి కార్యాచరణను ప్రకటిస్తారు.ఈ సమావేశానికి బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా అధ్యక్షత వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాని నరేంద్ర మోడీ హాజరుకానున్నారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను హాజరైన ప్రజాప్రతినిధులకు వివరించనన్నారు. జాతీయ అంతర్జాతీయ ఆర్థిక విషయాల మీద తీర్మానాలను ప్రవేశపెడతారు.ఈ సమావేశానికి భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా పూర్వ అధ్యక్షులు కర్నూలు జిల్లా ఇన్చార్జ్ జంగం రెడ్డి అంకాల రెడ్డి, కడప జిల్లా ఇన్చార్జి దుద్దకుంట వెంకటేశ్వర రెడ్డి, విట్టా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గృహోపదారులపై మోయలేని పన్నుల భారం

మొదటి పేజీ తరువాయి

అయినా ప్రజల గోడును ఆలకించే వారే కరువయ్యారు. వచ్చే ఆదాయం అంతా పన్నుల రూపంలో లాక్కుంటుంటే తామెలా కుటుంబాన్ని పోషించుకోవాలా పిల్లలను ఎలా చదివించుకోవాలి అంటూ ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ధర్మవరం మున్సిపాలిటీలో దాదాపు 35వేల గృహాలు ఉండగా ప్రస్తుతం రూ.8 కోట్లు ఇంటి పన్ను రూపంలో వస్తుండగా ఏప్రిల్ నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రావడంతో ఆ మొత్తం రూ.9.20 కోట్లకు చేరుతోంది. దీంతో రూ.1.20 కోట్లు అదనపు భారం మోయాల్సిన పరిస్థితి ధర్మవరం పట్టణ ప్రజలకు ఏర్పడుతోంది.

### మార్కెట్ విలువ ఆధారంగా ఆస్తి పన్ను...

మార్కెట్ విలువ (రిజిస్ట్రేషన్ విలువ) ఆధారంగా ప్రజలపై మరింత పన్నుల భారం విధిస్తోంది. దీని ప్రకారం ఆస్తి విలువ మార్కెట్ విలువ ప్రకారం మదింపు చేసి దాని ఆధారంగా ఆస్తి పన్ను విధిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఆస్తి పన్నుకు మరో 15 శాతం పెంచుతోంది. గతంలో టిడిపి ప్రభుత్వ అయామ్ లో మున్సిపాలిటీలో ఉన్న పన్ను విధానాన్ని వైసిపి ప్రభుత్వం మార్చి వేయడం వల్ల పట్టణ ప్రజలు ప్రతి ఏడాది 15% పన్నుల భారాన్ని భరించక తప్పని పరిస్థితి ఏర్పడుతోంది. టిడిపి హయాంలో అద్దె విలువ మున్సిపాలిటీలో జోన్ల వారీగా విభజించి ఆస్తి పన్ను విధించేవారు. దీంతో తక్కువ పన్ను ఉండేది. భవన నిర్మాణ కొలతలను పన్ను విధింపులో పరిగణలోకి తీసుకునేవారు. అంతేకాకుండా అప్పట్లో స్థలము ఎంత ఉన్నా అందులో నిర్మించిన భవన స్థలానికి మాత్రమే పన్ను విధించేవారు ఈ విధానాన్ని 1997 లోనే టిడిపి ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. వైసిపి ప్రభుత్వం తీసుకున్న కొత్త విధానం వల్ల పన్నులను ఇస్తారాజ్యంగా పెంచుతూ ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతోంది. నిర్మించిన భవనంతో పాటు ఆ భవనం చుట్టూ ఉన్న ఖాళీ స్థలాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం వదలకుండా పన్ను విధిస్తోంది. ప్రకారం కర్నూలు నిర్ణయించిన సమయంలో గతంలో చెల్లిస్తున్న పన్నుకు కొత్త విధానంలో నిర్ణయించిన పన్నుకు మధ్య వ్యత్యాసాన్ని నిర్ధారిస్తారు. తేడా ఉన్న పన్ను ఏటా 15% పెరుగుతుంది మార్కెట్ విలువ సమానమయ్యే





వరకు ఆ మాదిరిగా పెరుగుతూనే ఉంటుందని మునిసిపాలిటీ వర్గాలు పేర్కొంటున్నారు.

### ధర్మవరం మున్సిపాలిటీ నుంచి 1.20 కోట్ల రూపాయలు అదనపు భారం..

మున్సిపాలిటీ ఇంటి పన్నును 15% ప్రభుత్వం పెంచడంతో ప్రజలకు భారీ ఎత్తున అదనపు భారాన్ని భరించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఆస్తిపన్ను విషయంలో ప్రభుత్వ తీరు తగ్గేదే అన్న రీతిలో వ్యవహరిస్తుండడంతో గోటు చుట్టుపై రోకలి పోటులా తయారైందీ ప్రజల పరిస్థితి. ధర్మవరం మున్సిపాలిటీలో దాదాపు 35వేల గృహాలు ఉండగా అందున రూ ఎనిమిది కోట్లు ఆస్తిపన్ను వసూలు చేస్తుండగా మళ్లీ 15% పెంచడంతో మున్సిపాలిటీ కి రూ.1.20 భారం పెరగనుంది. వచ్చే ఏప్రిల్ నుంచి మున్సిపాలిటీ ఇంటి పన్ను రూపేనా రూ.9.20 కోట్ల దాకా ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేయడానికి సన్నద్ధమవుతున్నారు. త్వరలోనే పెరిగిన ఆస్తి పన్నుల రసీదులు ఇంటి యజమానులకు అందజేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

### పన్నుల భారాన్ని తగ్గించండి... పుర ప్రజలు

ఇప్పటికే ఇంటిపై చెత్త నీటి పన్నుతోపాటు ఆస్తి పన్ను భారీ ఎత్తున భరించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పట్టణ ప్రజలు పేర్కొంటు న్నారు. ఈ తరుణంలో మళ్లీ పన్నులు పెంచి మన నడ్డి విరుస్తున్నా రని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ వచ్చిందంటే పన్నుల భారంతో తల్ల డిల్లిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ప్రభుత్వం మా గోడును ఆలకించి పన్నులు పెంచకుండా యాదారూపంగా పన్నులు చెల్లించుకునేలా అవకాశం కల్పించాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఆస్తి పన్నును ఇలాగే పెంచుకుంటూ పోతే రోడ్ ఎక్కడం తప్ప మరో మార్గం లేదంటూ ప్రజా సంఘాలు వివిధ పార్టీల నాయకులు హెచ్చరిస్తున్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన సీఎం జగన్ గో బ్యాక్

### - అంబేద్కర్ విగ్రహం ఎదుట తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు నిరసన



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** అపద్దాలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం పేరుతో రాప్తాడు కు వస్తున్న సందర్భంగా తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ఆధ్వర్యంలో శనివారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర గో బ్యాక్ జగన్ అంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురాం, జిల్లా అధ్యక్షుడు గుత్తా ధనుంజయ, లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో విద్యార్థులకు సకాలంలో ఫీజులు చెల్లిస్తూ ప్రత్యేక బడ్జెట్ కల్పిస్తాం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కోసం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. ప్రతి సంవత్సరం డీఎస్సీ విడుదల చేసి ఉపాధ్యాయులు పోస్టులు భర్తీ చేస్తామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తెస్తాం, మద్యపానం నిసేదిస్తాం, అంటూ అనేక తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించకోకుండా ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ విద్యార్థులను నట్టేట ముంచి ఇప్పుడు ఎన్నికల సమయంలో మరొక్క సారి అధికారంలోకి రావాలని తప్పుడు మాటలు చెప్పడానికి సిద్ధం పేరుతో అనంతపురం జిల్లాకు రావడం తీవ్రంగా ఖండిస్తూ నిన్ను నమ్మ జగన్, నీవు మాకు వద్దు జగన్ నిన్ను జిల్లాలో అడుగుపెట్టనివ్వం జగన్ అని హెచ్చరిస్తూ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి వెంటనే నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం వస్తుంది నిరుద్యోగ యువతను ఆదుకుంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మీ నరసింహ, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు మనోజ్ , శివ,రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీఈఓకు శుభాకాంక్షలు తెలిపిన అపుస్మా నాయకులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా బి. వరలక్ష్మి బాధ్యతలు స్వీకరిం చిన సందర్భంగా అపుస్మా ఆధ్వర్యంలో శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు ప్రైవేట్ స్కూల్స్ ఎదుర్కొం టున్న సమస్యలను కూడా డీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు డీఈఓ కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అపుస్మా జిల్లా అధ్యక్షులు కుసుమ పుల్లారెడ్డి, జిల్లా కోశాధికారి ఇక్బాల్ అహ్మద్, గౌరవ అధ్యక్షులు నాయుడు, అనంతపురం సిటీ ప్రెసిడెంట్ శ్రీనాథ్, కోశాధికారి అన్వర్, నాయకులు మధుసూదన్ రెడ్డి, కొండారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మన్న, రఘునాథ్ రావు, రామచంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వాలంటీర్లు చేస్తున్న సేవలు శభాష్ : ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** ప్రజలకు వాలంటీర్లు చేస్తున్న సేవలు శభాష్ అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. తాడపత్రి పట్టణం లో ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నందు శనివారం ఏర్పాటుచేసిన వాలం టీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వం



అమలు చేస్తున్న సంక్షేమ పథకాల నునేరుగా ప్రజల కు అందిం చడంలో వాలంటీర్లుకీలకపాత్ర పోషిస్తుంది అన్నారు.వారు చేస్తున్న సేవలు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వరుసగా నాలుగోఏడాది వాలంటీర్లకు అభినందన కార్యక్రమం రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తుం దని తెలిపారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పనిచేసే ప్రభుత్వానికిమరింత మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. అనంతరం సేవా వజ్ర, సేవరత్న, సేవా మిత్ర పురస్కారాలను వాలంటీర్లకు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుర్రం రవి, మునిసిపల్ సిబ్బంది, మండల అధికారులు, వైసిపి కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో బాల్య వివాహాలు అరికడదాం

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ పిడి డాక్టర్ బి.యన్ శ్రీదేవి వీరి ఆదేశాల మేరకు శనివారం శెట్టూరు కేజీబీవీ నందు బాల్య వివాహాల నిషేధ చట్టం మరియు బాల్య వివాహాల నిలుపుదల రూల్స్ 2023 మరియు జీవో ఎంఎస్ నెంబర్ 31, 39 గురించి బాల్యవివాహాలు, బాలలపై జరిగే లైంగిక దాడులు నిర్మూలన గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ సమితి నుండి జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఆర్ మంజునాథ్ మాట్లాడుతూ బాల్య వివాహలు అన్న సామాజిక రుగ్మత వలన చిన్న బాలికల భవిష్యత్తు అంధకారం లో పడిపోతోందని, చిన్న పిల్లలకు ఎదిగి ఎదగకుండా బాల్యవివాహలు జరిగిపోతున్నాయి, వీటిని అరికట్టడానికి మనమందరం కలిసి సమిష్టిగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జి లలితమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలను ఆపడానికి అనంతపురం జిల్లా నందు గల ప్రతి గ్రామం కూడా ముందుకు కదలాలి అని సూచించారు. జిల్లా బాలల పరిరక్షణ సమితి నుండి ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ మాట్లాడుతూ బాల్య వివాహల వలన బిడ్డ



ఎదుగుదల, చదువు, ఆరోగ్యం అన్ని నష్టపోతుందని ఈ దూరచారాన్ని రూపుమాపడానికి తల్లిదండ్రులు లకు అవగాహన కార్యక్రమాలు చేయాలనీ తెలిపారు. మహిళా పోలీస్ ఏ.బేబీ మాట్లాడుతూ బాల్య వివాహల నిలుపుదలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన జిఓ ఎంఎస్ నెంబర్ 31, 39 గురించి క్షుణ్ణంగా వివరించారు, బాల్య వివాహాలు జరుగుతున్నట్టు మీకు తెలిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కు కాల్ చేయమని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందీ టీచర్ బి. వాణి, సోషల్ టీచర్ జి. వెంకటలక్ష్మి, ఏఎన్ఎం బి. నాగమణి, మరియు కేజీబీవీ సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.

## రేపు బూదగవి సూర్యనారాయణ స్వామి హుండీల లెక్కింపు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చారిత్రాత్మక బూదగవి సూర్యనారాయణ స్వామి కి రథసప్తమిని పురస్కరించుకొని హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకులను రేపు ( సోమవారం ) లెక్కించనున్నట్లు సమూహ దేవస్థానాల ఆలయ కార్యనిర్వాహణాధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. శని వారం సంబంధిత వివరాలను సమూహ దేవస్థానాల ఆలయ అధికారి అంగదాల కృష్ణయ్య విలేకరులకు వెల్లడించారు. రథసప్తమి పర్వదినం సందర్భంగా సూర్యదేవుని దర్శనార్థం ఆలయానికి వచ్చిన భక్తులు హుండీల్లో స్వామికి సమర్పించిన నగదు, ఇతరత్రా కానుకలను 2024 ఫిబ్రవరి 19 వ తేదీన (సోమవారం) ఉదయం 11 గంటలకు లెక్కించనున్నట్లు చెప్పారు. దేవాదాయ శాఖ అధికారులు, గ్రామస్తులు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హుండీలను తెరచి లెక్కించనున్నట్లు తెలిపారు. హుండీల లెక్కింపు కు గ్రామస్తులతోపాటు భక్తులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## వరి గడ్డి అగ్నికి ఆహుతి..

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధి లోని మాల్యం గ్రామం నందు శనివారం ప్రమాదవశాస్తూ కురువ రామచంద్రప్ప కు చెందిన గడ్డివాముకు నిప్పంటుకొని లక్ష రూపా యలు విలువగల గడ్డి అగ్నికి ఆహుతి అయింది. పశువుల కోసం గడ్డిని



కొనుగోలు చేసి తమ దొడ్డిలో వాము వేసుకోవడం జరిగిందని గడ్డివాము చుట్టూ కరెంటు వైర్లు గాని ట్రాన్స ఫార్మర్లు గాని లేవు ఎలా జరిగిందో అర్థం కావడం లేదని ఆ గ్రామస్తులు వాపోయారు. ఎవరైనా కావాలని నిప్పంటి నుంచి ఉన్నారా లేక ప్రమాదవశాస్తూ బీడీ సిగరెట్టు తాగి వేశారా పోలీసులు విచారణలో బయటపడాలని గ్రామస్తులు తెలిపారు. లక్ష రూపాయలు విలువ గల పశుగ్రాసం అగ్ని ఆహుతి కావడంతో రైతు రామచంద్రప్ప లాబోదిబో అంటున్నాడు. ప్రభుత్వం స్పందించి రైతు రామచంద్రప్పకు న్యాయం జరిగేలా చూడాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

# అన్నదాతలకు అండగా ఉంటా - గౌని ప్రతాపరెడ్డి

**-వకృత్వపు వ్యాసరచన పోటీలు, యువతకు అవగాహన సదస్సు...**
**- ప్రముఖ అడ్వకేట్ ప్రతాప్ రెడ్డి**



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** కల్మషం లేని మనస్తత్వం కలిగిన, రైతులకు అండగా నిలబడుతూ, రైతులపై జరుగుతున్న అన్యాలను ఎదిరించడానికి నేను రైతులకు అండగా ఉంటూ సిద్ధంగా ఉంటారని ప్రముఖ అడ్వకేట్ గౌని ప్రతాపరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రైతు రక్షణ వ్యవస్థాపకులు ప్రముఖ అడ్వకేట్, గౌనీ ప్రతాపరెడ్డి ప్రసంగిస్తూ దేశానికి అన్నం పెట్టే రైతుల కష్టనష్టాల గురించి ప్రస్తుత సమాజంలోని యువతకు అవగాహన కల్పించేందుకు ఈ వక్రతపు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు, న్యాయవాది గౌని ప్రతాపరెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని రాయల్ డిగ్రీ కళాశాల, భారత్ ఐటిఐ కళాశాల లను ఆయన సందర్శించారు. రాయల్ డిగ్రీ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపాల్ మురళి, అధ్యాపకుల సహకారంతో విద్యార్థులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన అన్నదాతల పరిస్థితి ప్రస్తుతం దయనీయంగా వుంది. అన్నదాతల సమస్యల పరిష్కారం కోసం రాయదుర్గం నియోజకవర్గం నందు రాయదుర్గం రైతు రక్షణా వేదికను ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. రైతుల గురించి ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులకు గల అవగాహన గురించి తెలుసుకునేందుకు, రైతుల కష్టాల నివారణకు తగిన మార్గాలను అన్వేషిస్తూ, అనేక మందితో నూతన ఆలోచనలను తెలుసుకుంటూ రైతుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రైతు రక్షణా వేదిక ఆధ్వర్యంలో ఆయా కళాశాలల్లో రాయదుర్గం అన్నదాతల సమస్యలు- వాటి పరిష్కార మార్గాలు అన్న అంశం పై 21-02-2024వ తేది లోపు వ్యాసరచన పోటీలు (ఇంటర్నల్ కాలేజ్ కాంపిటేషన్), 24-02-2024 తేది లోపు వకృత్వపు పోటీలు (ఇంటర్నల్ కాలేజ్ కాంపిటేషన్) లను ఆయా కళాశాలల్లో ఉపాధ్యాయుల అధ్యక్షతన ముగించాలని కోరారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 5 మంది విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేయనున్నాము. ఒకొక్క కళాశాల నుండి ఎంపికైన 5 మంది విద్యార్థులకు తిరిగి 23-02-2024 తేదీన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు వ్యాసరచన పోటీలు ఫైనల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 26-02-2024 తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు వక్రుత్వపు పోటీలు (ఇంటర్ కాలేజ్ కాంపిటేషన్) ఫైనల్స్ నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ వ్యాసరచన వకృతపు పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రధమ బహుమతి కింద రూ.5,116లు, ద్వితీయ బహుమతి కింద రూ.3,116లు, తృతీయ బహుమతి కింద రూ.1,116ల నగదుతో పాటు మొమెంటోలను అందించనున్నట్లు వివరించారు. కావున మీ మీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనే విధంగా ఆయా కళాశాలల యాజమాన్యం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయల్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ప్రసన్న కుమార్ యాదవ్, ఇతర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకీ సేవ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీనరసిం హస్వామి వారి పల్లకీ సేవ భక్తిశ్రద్ధలతో, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా, వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాచార్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘువేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.

## కనుల పండువగా తిమ్మప్ప స్వామి కళ్యాణత్సోవం



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని బసినేపల్లి గ్రామ శివారులో కొండపై వేలసిన గద్దేరాళ్ళ తిమ్మప్ప స్వామి కళ్యా ణత్సోవం శనివారం కనులపండుగగా కొనసాగింది. అలయ అర్చకులు రవి ప్రకాష్ రావు, సుధీంద్రనాథ్ అద్వర్యంలో వేకువజామున స్వామి మూలవిరాట్ సుగంధ ద్రవ్వలతో పంచామృతులతో ఆభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ ప్రంగణంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గద్దేరాళ్ళ తిమ్మప్ప స్వామి కళ్యాణత్సోవం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవానికి అయా ప్రాంతాలనుండి బారీ సంఖ్యలో పాల్గోని స్వామి ని దర్పించుకోని మేక్కులు తీర్చుకున్నారు. తిమ్మప్ప స్వామి నామస్మరణతో అలయం ప్రంగణం మారుమోగింది. విచ్చేసిన భక్తదాలులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అంతేకాకుండా భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో క్రికెట్ పిచ్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ధ్యానచంద్ర క్రీడా ప్రాణాంగం నందు క్రికెట్ నెట్ ప్రాక్టీస్ కొరకు క్రికెట్ పిచ్ తయారు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, పిడి రాజశేఖర్ మాట్లాడుతూ ఉన్నత పాఠశాల ధ్యాన చంద్ క్రీడ ప్రణాంగంలో క్రికెట్ నెట్ ప్రాక్టీస్ చేయడం కొరకు 20 వేల రూపాయలు ఖర్చుతో సిమెంట్ పిచ్ ను తయారు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు సహకారం అందించడం జరిగింది. ఈ పిచ్ మీద టెన్నిస్ బాల్ మరియు లెదర్ బాల్ తో నెట్ ప్రాక్టీస్ చేయడానికి వీలు ఉంటుందని, ఈ పిచ్ దాదాపుగా 20 సంవత్సరాలు పైగా నెట్ ప్రాక్టీస్‌కు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి పూర్వ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, పిడి రాజశేఖర్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

## సాయంత్రం వరకు కరెంటు లేక అల్లాడిన మండల ప్రజలు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరా శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రాకపోవడంతో కనేకల్ మండల వ్యాప్తంగా ప్రజల నా నా ఇబ్బందులు పడ్డారు. ఉరవకొండలో కె.వి నిర్వహణ పనులు కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శంకర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. కానీ ఒంటిగంటకు రావలసిన కరెంటు సాయంత్రం ఆరైనా రాకపోవడం వలన కరెంటు పైనే ఆధారపడిన చేతివృత్తిదారులు టైలర్లు, మేస్త్రీలు, వెల్డర్లు తదితర వినియోగదారులు చాలా ఇబ్బంది పడ్డామని తెలిపారు. 10గంటల పోయిన కరెంటు సాయంత్రం 6గంటలు అయిన రాకపోవడంతో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల అనేకమంది కార్మికులు పనులు లేక ఇబ్బంది పడ్డామన్నారు.

## విరాళాల కోసం ఇంటింటికీ సిపిఎం



**అనంతపురము బ్యూరో మేజరన్ న్యూస్** : సిపిఎం చేపట్టే ఉద్యమాలకు ఈనెల 19 నుండి 22 వరకు నగరంలో ఇంటిం టికీ తిరిగి విరాళాలు వసూలు చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ తెలిపారు. ఈ కార్యక్రమా నికి సంబం ధించిన పోస్టర్, స్టిక్కర్స్ స్థానిక గణేనా యక్ భవన్ లో శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాజకీయమంటే వ్యాపారంగా మారిందన్నారు. నోట్లకట్టలతో ఓట్లు కొనడమే ప్రజాస్వామ్యంగా మారింది. ఎన్నికల బాండ్ల పేరుతో వేల కోట్ల రూపాయల నల్లడ బ్బు అధికార పార్టీల ఖాతాల్లోకి వెల్లాయన్నారు. ఈ విధానం రాజ్యాంగ విరుద్ధం అని సుప్రీంకోర్టు రద్దు చేయాల్సి వచ్చిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది. పాలక రాజకీయాలకు పూర్తిగా భిన్నమైనవి కమ్యూనిస్టు రాజకీయాలు. ప్రజా సమస్యలపై నిజాయితీగా పని చేయడం, ప్రజల కోసం పనిచేయడం సిపిఎం విధానమన్నారు. జిల్లాలో రైతు, వ్యవసాయ కూలీల సమస్యలపై నిరంతరం సిపిఎం పనిచేస్తుందన్నారు. ఇటీవల జరిగిన అంగన్వాడి, మున్సిపల్ తదితర కార్మికుల సమ్మెలకు సిపిఎం అండగా నిలిచింద న్నారు. డిఎస్సీ నోటిఫికేషన్ కోసం జరిగిన ఆందోళనల్లో సిపిఎం అగ్రభాగాన నిచిలిందని, సాంస్కృతిక, సాహిత్య సభలకు చేదోడుగా నిలిచిందన్నారు. కార్మికులు, కష్టజీవులు ఇచ్చిన సొమ్ముతో ప్రజలకు జవాబుదారీగా ఉన్న సిపిఎంను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ నల్లప్ప, విసావిత్రి, ఎం బాలరంగయ్య, ఎస్‌నాగేంద్ర, నగర కార్యదర్శులు వి రామిరెడ్డి, ఆర్.వి. నాయుడు పాల్గొన్నారు.

## డా.బిఆర్ అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..

- ఈనెల 23 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరణకు గడువు
- మార్చి 5న ప్రవేశ పరీక్ష - ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ అధికారి ఏ.మురళీకృష్ణ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురము జిల్లా వ్యాప్తంగా డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియెట్ ప్రవేశాల కోసం నిర్వహించే అర్హత పరీక్షలకు బాల,బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మ డి జిల్లా కో ఆర్డినేటర్ ఏ.మురళీకృష్ణ శనివారం తెలియజేశారు. ఆయన మాట్లాడు తూ ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఉన్న 16 అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు 1200 సీట్లు, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో వివిధ గ్రూపుల్లో ప్రవేశాలకు 1120 సీట్లు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే జనవరి 25 నుండి ఆన్‌లైన్‌లో విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని, ఈనెల 23 దరఖాస్తు చేసుకునేం దుకు చివరి గడువు అన్నారు. మార్చి 10న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 5వ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యార్థిని, విద్యార్థులు ఇంకా ఎవరికైనా విషయం తెలియకుంటే వెంటనే హెచ్‌టిటిపిఎస్//ఏపీబీఆర్ఏజి సెట్.ఏపీసీఎఫ్ఎస్.ఇన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కన్వీనర్ తెలియజేశారు.

## వైయస్సార్‌సిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా మహేంద్ర

అగలి మేజర్ న్యూస్:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా బీసీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా మహేంద్ర ను నియమించారు. దీనికి సంబంధించి ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. నూతనంగా వివిధ విభాగాలు కమిటీలకు కేంద్ర పార్టీ కార్యాలయం పలువురిని నియమించింది. శ్రీ సత్య సాయి జిల్లా అగలి మండలం అగలి గ్రామానికి చెందిన మహేంద్ర గతంలో అగలి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గాను,జెసిఎస్ ఇన్చార్జిగా పార్టీకి సేవలు అందించడంతో ఆయన సేవలను గుర్తించి జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా ఈరోజు నియమించింది. ఈ సందర్భంగా మహేంద్ర మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు ఇచ్చిన సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం కొరకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని చెప్పడం జరిగింది. 2024 వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహేంద్ర కు కో ఆప్షన్ నెంబర్ నసీర్ సాబ్, గోవిందప్ప, గంటా నాగరాజు వినయ్ లు శాలువా కప్పి పూలమాలలు వేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.



## బాధిత కుటుంబాన్ని అక్కున చేర్చుకున్న కందికుంట

- ఉబిచెర్లకు చేరుకొని దెబ్బతిన్న ఇంటిని పరిశీలించిన కందికుంట
- తక్షణ సాయంగా రూ. 50వేలు ఆర్థిక సాయం
- కందికుంటకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



నల్లచెరువు, మేజర్‌న్యూస్ : ఉన్న ఇల్లు, సామాగ్రి పూర్తిగా దెబ్బతినడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. దిక్కు తోచని స్థితిలో మాకు ఇంకరెవ్వరూ ఆదుకొనేదంటూ కన్నీరు.. మున్నీరయ్యారు. కుమార్తె వివాహం ఆనందంగా జరుపుకొన్న కుటుంబ సభ్యులుజరుపు కోగా.. అంతలోనే గ్యాస్ పేలడంతో ఇల్లు పూర్తిగా కూలిపోయింది. ఆ సమయంలో కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో ప్రాణపాయం తప్పింది. ఇంటిలో ఉన్న విలువైన సామాగ్రి పూర్తిగా దెబ్బతింది. బాధిత కుటుంబ సభ్యులు ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్న సమయంలో నేనున్నానంటూ ముందుకొచ్చారు కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ శనివారం ఉబిచెర్ల గ్రామానికి చేరుకొని దెబ్బతిన్న ఇంటిని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం బాధితుడు రెడ్డెప్పను పరామర్శించి తక్షణ సాయంగా రూ. 50వేలు ఆర్థిక సాయం చేశారు. ఆందోళన వద్దు.. పూర్తి స్థాయిలో అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆసరా కోసం ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేయడం పట్ల గ్రామస్తులతో పాటు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ నాయకులు తెలిపారు. కష్ట కాలంలో ఉన్నప్పుడు ఆదుకొన్న కందికుంట వెంకటప్రసాద్‌కు బాధిత కటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ రాజశేఖర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఆంజినప్ప, లక్ష్మిపతి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించండి : నోడల్ అధికారి శివారెడ్డి



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది తమ విధుల పట్ల బాధ్యత వహించాలని ప్రజలకు పారదర్శకంగా సేవ అందించాలని జిల్లా గ్రామ , వార్డు సచివాలయ నోడల్ అధికారి శివారెడ్డి సూచించారు. శనివారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 1, 2 ఎనుమలపల్లి సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాల సిబ్బందితో వారి శాఖల విధి నిర్వహణ విధానాల ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు 544 దాకా వివిధ రీతిలో పౌర సేవలు సచివాలయాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.రూరల్ పరిధిలో 413, అర్బన్ పరిధిలో 131 సేవల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నందున సచివాలయానికి వచ్చే ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సూచించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా వారికి సహకరించి పథకాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రతి సచివాలయ సిబ్బంది యూనిఫా మ్ ను ఖచ్చితంగా ధరించాలన్నారు. కార్యాలయ పని వేళల్లో సిబ్బంది అందరూ తప్పనిసరిగా సచివాలయాల్లో ప్రజలకు అందుబా టులో ఉండాలన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు నోటీసు బోర్డులో ప్రదర్శనకు ఉంచాలని సూచించారు. ప్రభుత్వం సచివాలయ సిబ్బంది సేవలను గుర్తించి వారిని వివిధ స్థాయిలో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ పటిష్టంగా అమలు అవుతున్నదని ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆయా సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. సచివాలయంలోని అటెండెన్స్, మూమెంట్, స్టాక్ సర్వీస్, చలానా, ఉచిత సేవలు తదితర రికార్డులను, రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రత్యక్ష నగదు బదిలీ వివరాల పట్టికలను లబ్ధిదారుల వివరాలను (డి.బి. టి ) పరిశీలించారు. సచివాలయ యాప్ లను పరిశీలించి ప్రస్తుతం జరుగుతున్న కులగణన సర్వేలో భాగంగా ఆన్లైన్ లో నమోదు చేస్తున్న వివరాల్లో కొన్ని తప్పులు ఉన్నాయని గ్రహించి వాటిని వెంటనే సరిదిద్దుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు 91% కుల గణన ప్రక్రియ జరిగిందని మిగిలిన పనులు కూడా నేటి సాయంత్రంలోగా పూర్తి చేయాలని ఇందులో ఎలాంటి అనుమానాలు ఉన్న యెడల ఆయా డివిజన్ ,మండల స్థాయి అధికారులను సంప్రదించి వారి ద్వారా అనుమానాలను నివృత్తి చేసుకోవాలని నోడల్ అధికారి శివారెడ్డి సూచించారు.

### ముఖ్యమంత్రి హంద్రీనీవా, అనంత ప్రాజెక్టు,

## కుదిరేముఖ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు మీరు సిద్ధమా?

- రఘువీరా ముఖ్యమంత్రి జగన్ పై ప్రశ్నలతో సవాల్



**మడకశిర మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనంతపు రం" సిద్ధం" సభకు విచ్చేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లాకు సంబం ధించిన నాలుగు అంశాలపై సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారా ?అంటూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి ప్రశ్నలు సందించారు. శనివారం పట్టణంలోని శ్రీ నీలకంఠ శీతల గిడ్డంగి ఆవరణం లో విలేకరులతో మాట్లాడుతూ తాను జిల్లా వాసిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నీ నాలుగు ప్రశ్నల అంశాలకు సమాధానం చెప్పి తీరాలని ఆయన పేర్కొన్నారు.అందులోభాగంగా 1. హంద్రీనీవా ప్రాజెక్టులో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలల్లో పూర్తి చేస్తానని చెప్పిన మీరు ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఒక్క అంగుళం కూడా ముందుకు తీసుకువెళ్లలేదని ఇప్పటికైనా పూర్తి చేస్తారా? చేస్తే ఈ పనిని ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారో దీనికి మీరు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. 2.దేశంలోనే అత్యల్ప వర్షపాతం తక్కువ నమోదయ్యే రెండవ జిల్లాగా పేరు పొందిన అనంతపురంలో కరువు జిల్లాను కరువు నుండి నివారించడానికి "అనంత ప్రాజెక్టు"కింద 7860 కోట్లతో కేంద్రం మంజూరు చేసిన గత ప్రభుత్వం గానీ ప్రస్తుత ప్రభుత్వం కానీ పూర్తి చేయలేదని ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్టును ఎన్ని రోజుల్లో తీసుకొని వచ్చి అమలు చేస్తారని ప్రశ్నించారు.. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు అమలు కోసం అనంతపురం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు అందరూ కలిసి ప్రారంభించారని ఇందుకోసం అప్పట్లోనే100 కోట్ల రూపాయలు నిధులు సైతం విడుదల చేసి ప్రారంభించడం జరిగిందన విషయాన్ని గుర్తు చేశారు. మూడవ అంశం రాయదుర్గం నియోజకవర్గం లోని కుదురే ముక్ వద్ద స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ట్రై పార్టీ అగ్రిమెంట్ సైతం చేసుకున్న నేటికీ టిడిపి ప్రభుత్వం కానీ, ప్రస్తుత ప్రభుత్వం కానీ అక్కడ పరిశ్రమ నెలకొల్పడానికి ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు మీరు సిద్ధమా అంటూ ఆయన ప్రశ్నించారు. నా ల్గవ అంశం ఏపీఐఐసీ కింద మడకశిర, కళ్యాణదుర్గం కదిరి, నియోజకవర్గాల్లో వేలాది ఎకరాలు భూమి ని సేకరించి పరిశ్రమలు నెలకొల్ప లేదని నినదించారు.ప్రస్తుతం ఈ భూముల్లో పరిశ్రమల ఏర్పాటుకు మీరు సిద్ధమా అంటూ ఆయన ప్రశ్నించారు.సిద్ధం అయితే గత ప్రభుత్వంలో కానీ వైకాపా ప్రభుత్వంలో కానీ ఎందుకు పరిశ్రమల ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. విజయవాడలో పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించి పది లక్షల కోట్లు పెట్టుబడులు వస్తాయని పేర్కొన్నారు అలాంటప్పుడు ఈ ప్రాంతానికి ఎందుకు పరిశ్రమలు తీసుకురాలేదన విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కన్వినర్లు గౌడప్ప, నాగరాజు, సీనియర్ నాయకుడు గుర్రపు కొండ చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోగా అశోక్‌కుమార్ రెడ్డి



అమడగూరు, మేజర్ న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రాష్ట్ర వ్యా ప్తంగా బదిలీల్లో భాగం గా పుట్టపర్తి ఈ ఓ ఆర్ డి గా పనిచేస్తున్న అశోక్ కుమార్ రెడ్డి అమడగూరు ఎంపీడీ వోగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో మునెప్ప కర్నూలు జిల్లా మంత్రాలయం కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూత నంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండ లంలో పార్టీలుకు అతీ తంగా పనిచేస్తూ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తాన న్నారు. ముఖ్యంగా వేసవి దృష్ట్యా గ్రామా లలో త్రాగునీటి సమ స్య తలెత్తకుండా చూ స్తానన్నారు. ఇప్పటి నుంచే ఆయా గ్రామ పంచాయతీ కార్యద ర్శులు త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు.

# ఓట్ ఫర్ సిబిఎన్.. టీడీపీతోనే యువతకు ఉద్యోగాలు

## – కదిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో యువత ఓటే కీలకమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంది కుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శని వారం పట్టణంలోని ఎన్ జీ ఓ హోమ్ లో టి ఎన్ఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో ఓటు ఫర్ సీబీఎన్ కార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా కందికుంట వెంకట ప్రసాద్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో రాష్ట్రంలో వైసీపీ ప్రభు త్వం అధికారం లోకి రాగానే ప్రతి ఏటా యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తా మని ప్రగల్భాలు పలి కిన ముఖ్యమంత్రి జగన్ అధికారం లోకి రాగానే యువతను పూర్తిగా విస్మరించా రన్నారు. ఎంతో మంది ఉన్నంత చదువులు చదువుకున్న యువత ఉద్యోగాలు కోసం పక్క రాష్ట్రాలకు వలస వెళ్లే దుస్థితి తీసుకొచ్చిన ఘనత జగన్ మోహనరెడ్డి కే దక్కుతుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం నిరుద్యోగ భృతి, ఫీజు రీయంబర్స్ మెంటు, విదేశీ విద్యాదీవెన అందించమని, జగన్ రాగానే వాటిన్నటిని ఆటకెక్కించారని ఆరో పించారు. రానున్న ఎన్నికల్లో ఓటు అనే వజ్రాయుధం తో వైసీపీ కి గట్టి బుద్ధి చెప్పాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమం లో టిఎన్ఎస్ ఎఫ్ నాయకులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొ న్నారు.

# సేవకు తగిన గుర్తింపు..

## – ఇందుకూరు నారాయణరెడ్డిని సన్మానించిన వైసీపీ నాయకులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలో వైకాపా అభివృద్ధికి పార్టీ ఆవి ర్భావ నుండి చిత్త శుద్ధితో క్రమశిక్షణ గల కార్యకర్తగా, వైకాపా పార్టీ మండల కన్వీనర్ గా అందించిన సేవ లను గుర్తించిన వైకాపా అధినాయకులు వైకాపా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా ఇందు కూరు నారాయణ రెడ్డిని నియమించడం హర్షనీయమన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పద వులు పొందాలని పలువురు వైకాపా నాయకులు పేర్కొ న్నారు. శనివారం వైకాపా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమి తులైన ఇందుకూరు నారాయణరెడ్డిని శనివారం పార్టీ కార్యా లయ ఆవరణలో వైకాపా నాయకులు ఘనంగా సన్మానించా రు. ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాను చేసిన సేవలను గుర్తిం చి తనపై ఉంచిన బాధ్యతను త్రికరణ శుద్ధితో చేపడతానని, తనపై ఉంచిన నమ్మ కాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి, కార్యకర్తల సంక్షేమానికి పాటు పడతానని, తన ఉన్నతికి సహకరించి శ్రమించి ప్రోత్సాహిం చిన మండల వైకాపా ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, నాయ కులకు రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఇందుకూరు నారాయణరెడ్డి పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో పార్టీ విజ యానికి కృషి చేస్తామ న్నారు. ఈ సందర్భం గా మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి, సర్పంచు లక్ష్మీదేవి చంద్రాయుడు, ఉపా ధ్యక్షులు వరలక్ష్మీ వెంకటేశ్వర్ రెడ్డి, సుద ర్శన్, లోకేష్, పలు వురు సర్పంచులు వైకాపా నాయకులు, కార్యకర్తలు శాలువాలు పూలమాలలతో నారా యణరెడ్డిని సత్కరిం చారు.

# సిద్ధం సభను విజయవంతం చేయండి – ఆలూరు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గం కేంద్రంగా నేడు జరగనున్న విజయవంతం చేయాలని వైయస్ఆర్సీపీ మండల ఇన్చార్జి ఆలూరు రమణారెడ్డి పిలుపునిచ్చారు. సింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా 250 బస్సులు మం డల వ్యాప్తంగా 52 బస్సుల్లో సిద్ధం సభకు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అయితే భీమిలి, దెందు లూరు సిద్ధం సభల కంటే రాప్తాడు సిద్ధం సభకు భారీగా జన సందోహం తరలి వచ్చే విధంగా ఏర్పాట్లు జరిగాయన్నారు. నేడు జరగబోయే సిద్ధం సభకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వాలంటీర్లను సన్మానించిన ఎమ్మెల్యే..



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యా లయం నందు ఉత్తమ సేవలందించిన వాలం టీర్లను సేవ వజ్ర, సేవా రత్న, సేవా మిత్రాలతో సన్మానించే వాలంటీ ర్లకు వందనం కార్యక్ర మంలో కదిరి శాసన సభ్యులు డాక్టర్ పి వి సిద్ధా రెడ్డి పాల్గొని, వాలంటీర్లకు నగదు బహుమతులను అందజే యడంతోపాటు, దృశ్యాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా చేపట్టినటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపట్టి ప్రజాదరణ పొందారన్నారు. కనివి ని ఎరుగని రీతిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేపట్టి ఈ పథకాలను గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా, వాలంటీర్ల ద్వారా ప్రజల ఇంటి వద్దకే చేరవేసే విధంగా ప్రణా ళికాబద్ధంగా అమలుప రుస్తున్నార న్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా దాదాపు 33 సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. వీటన్నిటిని వాలంటీ రులైన మీ ద్వారా ప్రజలకు అందజేస్తు న్నారని తెలిపారు. ప్రజలకు ఏమి అవస రం వచ్చినా ముందు గా గుర్తొచ్చేది వాలం టీర్లేనని, అంతటి ప్రాముఖ్యతను జగన్మోహన్ రెడ్డి మీకు కల్పించారన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం లో ప్రముఖ పాత్ర పోషిస్తున్న వాలంటీర్ల సేవలను గుర్తించిన ప్రభుత్వం ప్రతి ఏడాది కూడా మీ సేవలకు గాను సేవ వజ్రా, సేవా రత్న మరియు సేవ మిత్ర అవార్డులతో సత్కరించుకుంటున్నామన్నారు. ఈ అవార్డు లను వరుసగా నాలుగ వ ఏడాది వాలంటీర్లకు అందజేస్తున్నామని తెలిపారు. ఈ విధమై నటువంటి ప్రోత్సా హాన్ని అందజేస్తున్న జగనన్న చేపట్టబోయే ప్రతి కార్యక్రమం కూడా ప్రజల చెంతకు చేరవే యడంలో చురుకుగా పని చేయాలని తెలుపుతూ వాలంటీర్ల తరపున జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్ర తినిధులు పాల్గొన్నారు.

# 'సిద్ధం' సభకు ఉప్పెనలా తరలిరండి

## – వైసీపీ శ్రేణులకు కదిరి వైసీపీ సమన్వయకర్త మక్బూల్ అహ్మద్ పిలుపు



కదిరి, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాప్తాడు నియోజ కవర్గంలో ఆదివారం ' సిద్ధం' సభ నిర్వహించడం జరుగుతుందని, ముఖ్యమంత్రి సభకు కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు ఉప్పెనలా తరలిరా వాలని కదిరి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త బి.ఎస్.మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాప్తాడులో నిర్వహించే సభ చరిత్రలో నిలిచి పోతుందన్నారు. కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు, అభిమానులు కోసం ప్రత్యేకంగా 225 బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొందిన ప్రతి లబ్దిదారు, వైసీపీ కుటుంబ సభ్యులంతా తప్పక హాజరు కావాలని, కదిరి నియోజకవర్గంలో వైసీపీ తిరుగులేదని నిరూపించేలా సిద్ధం సభకు తరలిరావాలని పిలుపుని చ్చారు. సభకు హాజరయ్యే కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు ఉదయం టిఫెన్, మధ్యాహ్నం భోజనం సౌకర్యం కల్పించడంతో పాటు సభ పూర్తి అయినవెంటనే తిరిగి అదే బస్సులలోనే వారి గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందని పేర్కొన్నారు.

# గ్రామానికి తీరిన దాహార్తి..

## – రూ. 50.91 లక్షల నిధులతో వాటర్ ట్యాంక్ నిర్మాణం

## – ప్రారంభించిన ఏపీ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ : తాగునీటి అవస్థలకు ఫుల్‌స్టాప్ పెట్టే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేస్తున్నాయి. జలజీవన్ మిషన్ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించి ప్రజల కష్టాలను తీరుస్తున్నట్లు ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి అన్నారు. బుక్కరాయసముద్రం మండల పరిధిలోని వడియంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును సాంబ శివారెడ్డి మరియు ఎం. వీరాంజనేయులు ప్రారం భించారు. ప్రజల దాహార్తి కోసం జలజీవన్ మిషన్ పథకం క్రింద దాదాపు రూ.50.91 లక్షల నిధులతో వాటర్ ట్యాంకు మరియు పైపు లైన్ నిర్మాణం చేశారు. గ్రామంలోని అన్ని కుటుంబాలకు కొళాయి కనెక్షన్ ఇవ్వడం స్థానిక తాగునీటి వనరుల లభ్యత, సమస్యను అధిగమించడం ప్రస్తుతం ఉన్న తాగునీటి పంపిణీ వ్యవస్థ నుంచి మరింత మెరుగైన సేవలు అందించడం జరుగుతుందన్నారు. కిలోమీటరు దూరం వెళ్లి తాగునీటిని తెచ్చుకోవాల్సి వచ్చేది. రోజూ అవస్థలు తప్పేవి కావు. ప్రస్తుతం జలజీవన్ మిషన్ ద్వారా గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించారు. ఇంటిముందే కొళాయి ఏర్పాటు చేయడంతో గ్రామంలోని ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. స్వచ్ఛమైన నీరు అందిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నీలం భాస్కర్, ఎంపీడీవో శోభా రాణి, నాయకులు అనంత వెంకటరెడ్డి, బుల్లె రాజా, శేషానంద రెడ్డి, లచ్చి, ఆర్డబ్ల్యూఎస్ అధికారుల జనార్ధన్ ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



లేపాక్షి మేజర్ న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సత్య సాయి జిల్లా జా యింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ శనివారం నాడు మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బయన్నపల్లి,లేపాక్షి, కంచిసముద్రం, సిరివరం, మద్దిపి,మానేంపల్లి, పంచాయతీ లలోని పోలింగ్ కేంద్రం లైన పాఠశాల లను తనిఖీ చేసి ఓటరు లకు కల్పించవలసిన సౌకర్యం లగురించి చర్చించారు.అదేవిదంగా పాఠశాల లోని చిన్న పిల్లలు తో కొంత సేపు ముచటించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ వాసుదేవగుప్త, యమ్ ఈ ఓ నాగరాజు నాయక్, కుళ్లాయప్ప, ఇంజనీర్ హనుమనాయక్, సెక్రటరీ మల్లికార్జున పాల్గొన్నారు.

# జిల్లా గ్రంధాలయానికి పుస్తకాలు అందజేత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :రిటైర్డ్ ప్రిన్సిపల్, సాహితివేత్త, వక్త, సంఘసంస్కర్త రమేష్ నారాయణ రచించిన జూపల్లి జీవన రేఖలు, డా. ఉమర్ అలీషా దివ్య భావలహరి అను పుస్తకాలను శని వారం జిల్లా గ్రంథాలయంలో సంస్థ అధ్యక్షులు ఉమా మోహన్ రెడ్డి, కార్యదర్శి పి. రమ కి 100పుస్తకాలు అందచేశారు. అధ్యక్షులు వారు రమేష్ నారాయణ రచించిన ప్రతి పుస్తకం గ్రంధాలయాలకు ఉచితం గా ఇస్తున్నందుకు ఆయన కు ప్రతేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంధాలయ అధికారి వి. సుబ్బ రత్నమ్మ, సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ గ్రహీత డాక్టర్ పతికి రమేష్ నారాయణ, సీనియర్ రచయిత కుంటి మురలీకృష్ణ రచయిత రియాజుద్దీన్ సీనియర్ ఎడిటర్ గాజుల నాగభూషణ్,ఆశ్రయ కృష్ణారెడ్డి నాగ శివ, పాఠకులు పాల్గొన్నారు.



# వచ్చే ఎన్నికల్లో టిడిపిని ఆదరించండి

**-బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో టిడిపి నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్....** రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టి సైకో జగన్ ను ఇంటికి సాగనంపాలని టిడిపి నాయకులు ప్రజ లకు పిలుపునిచ్చారు. బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్య క్రమంలో భాగంగా టిడిపి నాయకులు పట్టణం లోని ఏడో వార్డులో ప్రకటిం చారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఇచ్చే ఆరు ప్రధాన పథకాల ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. సైకో జగన్ ప్రభుత్వం ఆ చేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వంద రూపాయలు లాక్కుంటుందని అలాంటి ప్రభుత్వానికి చెక్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి బీసీ ఎస్సీ ఎస్టీల పైన దాడులే కాకుండా వారి ఆర్థిక మూలాలు పై కూడా పడి దోచుకున్నారన్నారు. సైకో ప్రభుత్వంలో తమ పిల్లలకు ఉద్యోగాలు లేక చదువుకోవడానికి ఆర్థిక సాయం అందజేయలేక నిస్సహాయ స్థితిలో ఉండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. పరిస్థితిలో అనుభవజ్ఞుడైన చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర స్వరూపమే మారిపోతుందన్నారు. తమ పిల్లలకి జాబు కావాలంటే బాబునే వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కమతం కాటమయ్య, పురుషోత్తం గౌడ్, పరిచే సుధాకర్, భీమినేని ప్రసాద్ నాయుడు, రాళ్లపల్లి షరీఫ్, అత్తర్రహీం, అనిల్, సనత్ కుమార్ మహిళా నాయకురాళ్లు స్వర్ణకుమారి, మాదన మహేశ్వరి, మున్ని శారద, చౌడమ్మ, నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి నివారణకు నడుం బిగించిన గోనుగుంట్ల

**-పాడైన బోర్లకు మరమ్మత్తులు**
**-ఆనందంలో గ్రామస్తులు**



**ధర్మవరం మేజర్ న్యూస్.** అసలే ఎండ వేడిమి ఉక్కిరి బిక్కిరి అవుతున్న తరుణమిది. గ్రామాల్లో గుక్కెడునీటి కోసం మనుషులే కాదు పశు పక్ష్యాదులు సైతం పరిస్థితి నెలకొంటోంది. తాగునీటి సమస్యను తీర్చడానికి ప్రభుత్వం స్పందించకపోవడంతో తాగునీటి కోసం గ్రామీణ ప్రజలు పడుతున్న బాధలు అన్ని ఇన్ని కావు. ఇటువంటి తరుణంలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ గ్రామాల్లో నీటి ఎద్దడిని చూసి చెల్లించి పోయారు. నియోజకవర్గంలో ఏ గ్రామంలోనూ నీటి సమస్య తలెత్తకూడదని భావించారు. అనుకున్నదే తరుణం జిల్లా అధికారులను కలిసి ధర్మవరం నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. కాదంటే తన సొంత నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా అధికారులు నీటి సమస్యపై దృష్టి పెట్టకపోవడంతో తానున్నానంటూ ప్రజల కోసం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ముందుకు వచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా తమ అనుచర వర్గాన్ని పిలిపించి ఏఏ గ్రామాల్లో నీటి సమస్య ఉందో గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. దీంతో అనుచర వర్గం గ్రామాల బాట పట్టింది. గోనుగుంట్ల సూర్యనారాయణ తమ సొంత నిధులు కేటాయించారు. ఎక్కడికి ఎక్కడ ఆయా గ్రామాల్లో ఆయన అనుచరులు మరమ్మత్తుల పనుల్లో మునిగిపోయారు. అందులో భాగంగా ధర్మవరం మండలం ముచ్చురామి గ్రామంలో కన్వీనర్ చిగిచెర్ల అరవింద్ రెడ్డి, రేగాటి పల్లి చిలకం సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో చేతి బోర్ తో పాటు పంచాయితీ బోరును మరమ్మత్తు పనులు చేపట్టారు. తమ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించి మనుషులకే కాకుండా పశుపక్ష్యాదుల కు దాహార్తిని తీరుస్తున్నందుకు ఆ గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. మానవతా దృక్పథంతో చేస్తున్న మంచి కార్యాన్ని అభినందిస్తున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు.

# బస్సు సర్వీసులు లేక ప్రయాణికుల అవస్థలు





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆర్టీసీ బస్టాండులో అవసరమైన బస్సు సర్వీసులు లేకపోవడంతో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రయాణికులు తీవ్రమైన అవస్థలు పడ్డారు. అనంతపురం కేంద్రంగా రాప్తాడు వద్ద నేడు జరగనున్న సిద్ధం సభకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హాజరవుతున్న నేపథ్యంలో స్థానిక డిపో నుంచి 39 బస్సు సర్వీసులను సభకు జనాన్ని తరలించేందుకు కేటాయించారు. డిపోలో ప్రస్తుతం 60 దాకా సర్వీసులు ప్రతిరోజు వివిధ మార్గాల్లో ప్రయాణికులను గమ్యానికి చేరుస్తున్నాయి. అందుబాటులో ఉన్న 60 సర్వీసుల్లో సభకు జనాన్ని తరలించేందుకు 39 బస్సు సర్వీసులను పంపడంతో స్థానికంగా ఇక్కడ ప్రయాణికులు తీవ్రమైన అవస్థలు పడ్డారు. ఇక్కడి నుంచి అనంతపురం, కళ్యాణదుర్గం, రాయదుర్గం, గుంతకల్ తో పాటు గ్రామాలకు వెళ్లేందుకు బస్సు సర్వీసులు లేకపోవడంతో ప్రయాణికులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. మహిళలు పిల్లలతోపాటు లగేజీని పట్టుకొని ప్రయాణ ప్రాంగణంలో గంటల కొద్దీ నిరీక్షించారు. ఉన్న అరకొర సర్వీసులు ప్రాంగణంలోకి రాగానే బస్సులో సీట్ల కోసం పోటీపడి ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు సోమవారం దాకా ఇబ్బందులు తప్పవని తెలిసి , కొందరు ప్రయాణాలు వాయిదా వేసుకుని వీళ్లకు తిరిగి ముఖం పట్టారు. ముఖ్యమంత్రి జగన్ సిద్ధం బహిరంగ సభకు ప్రైవేట్ తో కలిపి 3వేల ఆర్టీసీ సర్వీసులు కేటాయించినట్లు సమాచారం.

## జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోండి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ కోర్టుల యందు మార్చి 9వ తేదీన లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు లోక్ అదాలత్ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ మండల న్యాయ సేవాధికారి కమిటీ చైర్మన్ ఎం శంకర్ రావ్ మరియు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, ముజీబ్ పసపల సయ్యద్ శనివారం సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు హాల్ నందు ప్రెసిడెంట్ మరియు బార్ అసోసియేషన్ మెంబర్స్ పెనుకొండ వారి తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ లోక్ అదాలత్ లో బ్యాంకుకు సంబంధించిన కేసులు, రాజీ చేయదగిన క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, భరణం కేసులు, సివిల్ కేసులు, ప్రామిసరి నోటు కేసులు పరిష్కరించు కోవచ్చునని తెలియజేశారు. ఈ సదవకాశాన్ని కక్ష దారులు వినియోగించుకొనే లాగా చూడాలని కోరారు. ఈ సమావేశమందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగరాజు, ఏజిపి, భాస్కర్ రెడ్డి మరియు న్యాయవాదులు శర్మ, నాగిరెడ్డి, మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సిల్ అశ్వర్థ నారాయణ్, నాగార్జున కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కంబాలప్ప ఎన్నిక



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కంబాలప్పను నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మాజీ సర్పంచ్ కంబాలప్ప మండలంలో పార్టీ బలోపేతానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సేవలను గుర్తించి వైసిపి అధిష్టానం పదవిని ఆయనకు అప్పగించారు. పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఆయన శనివారం మీడియాకు తెలిపారు.

## అధికారుల అత్యుత్సాహం?

**-టిడిపి ఫ్లెక్సీలను తొలగించడం అన్యాయం.. మండల కన్వీనర్ సుధాకర్**



**రామగిరి మేజర్ న్యూస్:** నేడు సిద్ధం సభలో పాల్గొనడానికి సీఎం జగన్ రాప్తాడు కి వస్తున్న సందర్భంగా రాప్తాడు నియోజకవర్గం వర్గానికి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామగిరి మండల కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జెండాలను తొలగించడం చాలా అన్యాయమని మండల కన్వీనర్ సుధాకర్ వాపోయారు. రాప్తాడు నియోజకవర్గం కేంద్రానికి సీఎం జగన్ వస్తున్న నేపథ్యంలో అధికారులు అత్యుత్సాహం చూపుతున్నారని మండల టిడిపి కార్యకర్తలు వాపోయారు .రామగిరి మండల కేంద్రంలో వైసిపి జెండాలు ఫ్లెక్సీలు తప్ప ఇతర పార్టీల ఫ్లెక్సీలు కనపడవద్దని వైసీపీ నాయకులు అధికారులకు హుకుం జారీ చేయడంతో టిడిపి ఫ్లెక్సీలను తొలగించడం జరిగింది .ఎక్కడో జరుగుతున్న సీఎం సభకు ఇక్కడ టిడిపి ఫ్లెక్సీలు తొలగించడం అన్యాయమని మండిపడ్డారు. టిడిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ మంత్రి పరిటాల సునీత సొంత ఖర్చులతో నిర్మించిన గ్రామ ముఖద్వారానికి వైసీపీ ఫ్లెక్సీలు ఎలా కడతారంటూ ??వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శనివారం పెనుకొండ సబ్ కలెక్టర్ అధ్యక్షతన సబ్ కలెక్టరు కార్యాలయం నందు సెక్టార్ ఆఫీసర్ మీటింగ్ నిర్వహించడమైనది. సమావేశము నందు పెనుకొండ సబ్ కలెక్టర్ మాట్లాడుతూ జరగబోవు ఎన్నికల యందు మీకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ నందు వాటర్ స్పైపీసులిటీ, ర్యాంపు, పవర్ కనెక్షన్, బూత్ రూమ్స్ మొదలగు వాటిపై నివేదిక ఇవ్వాలని మీటింగ్ నందు తెలియాజేశారు. ఈ సమావేశమునకు అందరూ సెక్టార్ ఆఫీసర్స్ ఎఇఆర్ఓలు సమావేశమునకు హాజరయ్యారు.

## గడేకల్లో 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ'



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండలం గడేకల్ గ్రామంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడేకల్ గ్రామస్తులు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు బ్రహ్మరథం పట్టారు. మంగళ హారతులతో మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటా బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ బ్రోచర్లను ప్రతి ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ తమ పార్టీ చేయబోయే ఆరు గ్యారెంటీ ల గురించి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, గ్రామ నాయకులు, జనసేన కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరైయ్యారు.

# న్యాయపరమైన డిమాండ్లను పరిష్క రించాలి : జేఏసీ



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు కదిరి జెఏసి చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో శనివారం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ఆర్టీసీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పెన్షనర్లు, ఆర్టీసీ తమ న్యాయపరమైన డిమాండ్ల కొరకు పెద్ద సంఖ్యలో ఆర్ అండ్ బి బంగ్లా నుండి ర్యాలీగా బయలుదేరి వేమారెడ్డి సర్కిల్ అంబేద్కర్ సర్కిల్ మీదుగా కదిరి తాసిల్దార్ ఆఫీస్ కు చేరుకొని తాసిల్దార్ కి తమ న్యాయపరమైన డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో కదిరి జేఏసీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ డిఏ బకాయిలు ఐఆర్, సరెండర్ లీవులు ఎన్క్యాష్మెంట్ బకాయిలు మూడు సంవ త్సరాల నుండి ఇవ్వ లేదన్నారు. జిపిఎఫ్ లోన్లు నెలల తరబడి ఇవ్వడం లేదు కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కి రెగ్యు లరైజేషన్ సిపిఎస్ ఈ హెచ్ ఎస్ కార్డులు అన్ని ప్రైవేటు ఆస్పత్రుల అనుమతి ఇవ్వకపోవడం మొత్తం పదహారు డిమాండ్లు తో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎన్ఎంయు హరి మోహన్, బైరిశెట్టి, నబీ రసూల్, జేఏసీ కో చైర్మన్ రమేష్ బాబు, పెన్షనర్ల సెక్రటరీ ఆత్మ రెడ్డి, మున్సిపల్ వర్కర్ లీడర్ దేవన్న, వివిధ పి హెచ్ సి ల ఆరోగ్య సిబ్బంది ముని సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికులు తమ వివరాలు నమోదు చేసుకోవాలి



కదిరి, మేజర్ న్యూస్ : నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్ (సమస్తే) పథకంలో కార్మికులు తమ వివరాలను నమోదు చేసుకోవా లని పురపాలక సంఘం కమిషనర్ కిరణ్ కుమార్ గురు వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టిక్ ట్యాంకులు శుభ్రపరిచే కార్మికులు, ట్యాంక్ డ్రైవర్లు, హెల్పర్ల జీవన భద్రత, మెరు గైన ఉపాధి కల్పన, సామాజిక న్యాయం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాన్ని స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహిస్తున్నట్టు పేర్కొ న్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం ఈ పథకంలో నమోదు కార్యక్రమ శిబిరాన్ని నిర్వ హించినట్టు తెలిపారు. అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని, తమ వివరాలను, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఏదైనా సంస్థ లో పనిచేస్తు న్న గుర్తింపు కార్డు, కుటుంబ సభ్యుల వివరాలు, ఆదాయ వివరాల నకళ్లు సమర్పించి నమోదు చేసుకోవాల న్నారు. ఉచిత వైద్యం, మెరుగైన ఉపాధికి రుణాలు, పిల్లలకు ఉపకార వేతనాలు అందుతాయని తెలి పారు. కార్యక్రమంలో నోడల్ అధికారి సివి రమణ, పర్యావరణ కార్యదర్శులు మధు సూదన రెడ్డి, పరమే శ్వర్, పవన్ రెడ్డిసేఖర్, శ్రీనివాసులు, హుస్సేన్, వీరచంద్రుడు,ప్రతాప్ ఇతర కార్యదర్శులు పాల్గొన్నారు.

# రేపు వాలంటీర్ల సన్మాన కార్యక్రమం



రొళ్ల, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహ స్వామి ఆలయం ఆవరణంలో సోమవారం సేవ మిత్ర, సేవ రత్న, సేవ వజ్ర అవార్డుకు ఎంపికైన వాలంటీర్ల కు సన్మాన కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ ప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి హాజరువుతున్నట్లు తెలిపారు. వాలంటీర్లకు పూలమాల శాలువా కప్పి సన్మానం తో పాటు బ్యాడ్జ్, మెడల్, సర్టిఫికెట్, నగదు ప్రోత్సహకాం అందించనున్నారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వార్డు సభ్యులు, అధికారులు,వాలంటీర్లు, పాల్గొని కార్యక్రమం విజయ వంతం చేయాలన్నారు.

# వృత్తి విద్యపై అవగాహన సదస్సు..

నంబుల పూలకుంట నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపాన ఉన్న కేజీబీ వి పాఠశాలలో ఇం చార్జ్ ప్రిన్సిపాల్ పావ ని, ఒకేషనల్ ట్రైనర్ అలియాజ్ ఆధ్వర్యం లో లీర్నెట్ స్కిల్ ఫర్ లైఫ్, వొకేషనల్ కోఆర్డి నేటర్ రావు ,రమేష్, దుర్గాప్రసాద్, నాగరాజ్ వారి సహకారంతో విద్యార్థులను స్థానిక సచివాలయం పరిశీల నకు తీసుకువెళ్లడం జరిగింది . ఈ సంద ర్భంగా డిజిటల్ అసిస్టెంట్ గురుస్వామి మాట్లాడుతూ కంప్యూటర్ పై అవగ హన కల్పించి,జీవితం లో విద్యార్థినిలు కచ్చి తంగా కంప్యూటర్ పై అవగాహన కల్గి ఉండా లన్నారు. విద్యతో పాటు వృత్తి విద్యపై అవసరం ఉందన్నారు. పాఠ్య పుస్తకాలు తో పాటు ప్రత్యక్ష అను భవాల ద్వారా బోధనం చేయడం మరింత ఫలితాలను ఇస్తుందని వృత్తి విద్య శిక్షకులు తెలియజేశారు. 9వ తరగతి, వారికి ఇంటర్ విద్యార్థులకు ఈ విషయం పై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యా యులు అరుణ, రుద్రమ్మ, శోభ, మహి ళా పోలీస్ లలిత పాల్గొన్నారు.




# సమాచారం లేక మంత్రి హోదాలో పెద్దిరెడ్డి స్పందించారు

## – మంత్రి మాటలపై స్పందించిన రఘువీరా



మడకశిర మేజర్ న్యూస్ : సీనియర్ రాజకీయవేత్త అయ్యి వుండి మంత్రి పెద్దిరెడ్డి సమాచారం లేక స్పందించడం పట్ల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి తప్పు పట్టారు. కాంగ్రెస్ పార్టీ చనిపోయినట్లు అందుకు నలుగురు పాడి మెస్తున్నారని పేర్కొన్న నేపథ్యంలో తాను స్పందించి కాంగ్రెస్ పార్టీని వాడుకున్న వారే చంపడానికి ప్రయత్నించారని ఉన్న కాంగ్రెస్ పార్టీలో ని నేతలు 10 నుండి 20 మంది దాకా నేతలు కాంగ్రెస్ పార్టీ ని కాపాడడానికి ప్రయత్నం చేస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు. అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి 2014లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలన్న లక్ష్యంతో నిర్దేశించిన మార్గంలోనే తాము నడుస్తున్నామే తప్ప తాము ఎక్కడ దారి తప్ప లేదన్న విషయాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గ్రహించాలన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మృతి చెందిన తర్వాత స్వయాన జగన్మోహన్ రెడ్డి ఆనాడు కాంగ్రెస్ పార్టీని గెలిపించి నాన్న జ్ఞాపకార్థం రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని స్వయాన పేర్కొనడం జరిగిందని ఆయన ఆ వీడియోని సైతం పాత్రికేయులకు చూపించి వినిపించారు. అదే దారిలో మీరు తప్పినా మేము మాత్రం దారి తప్పడం జరగదని ఆ దారిలోనే కొనసాగుతూనే ఉంటామని ఇదే బాటలో షర్మిల కూడా అదే దారిలో నడుస్తోందని ఆయన పేర్కొన్నారు. 2024లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి మీరు సిద్ధమా అంటూ ఆయన ప్రశ్నించారు. నాపై ఆరోపణలు చేయండి కానీ హుందాతనంగా వ్యవహరించాలని హితువు పలికారు. పుట్టపర్తిలో సత్యసాయిబాబా మృతి చెందినప్పుడు తాను డబ్బును, బంగారంను లారీల్లో తరలించారని చేసిన ఆరోపణలను విచారణ వేయించండి అంటూ మంత్రి పెద్దిరెడ్డికి సవాల్ విసిరారు. పుట్టపర్తి ట్రస్ట్ చైర్మన్ రత్నాకర్ కు అవార్డు ఇచ్చిన విషయం తెలుసు కదా అతనితోనే నిజమా అబద్ధమా అన్నది అడిగి తెలుసుకోవాలని మంత్రికి సూచించారు. అధికారంలో ఉన్నవారు ప్రశ్నలకు సమాధానం చెప్పాలి తప్ప తప్పించుకోవడానికి ఇలా అసత్య ఆరోపణలు చేయడం రాజకీయ హుందాతనానికి తగదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్, రొళ్ళ కన్వినర్ గౌడప్ప, గుడిబండ కన్వినర్ నాగరాజు, సీనియర్ నాయకుడు గుర్రపు కొండ చౌడప్ప పాల్గొన్నారు.

# శ్రీ అయోధ్య సీతారాముల కళ్యాణ మహోత్సవానికి తరలిరండి

## – కదిరి సేవా భారతి అధ్యక్షులు చెన్నరాయ శెట్టి



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ప్రాంతం లోని ప్రజలు సుఖశాం తులతో ఉండాలని, సుభిక్షంగా వర్షాలు కురవాలని ఈనెల 21న శ్రీ అయోధ్య రాముడి కళ్యాణోత్సవం కదిరి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్నట్లు కదిరి సేవా భారతి అధ్య క్షులు చెన్నరాయశెట్టి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారితో పాటు సేవా భారతి సభ్యులు మాట్లాడారు. కదిరితో పాటు 12 మండలా లకు సంబంధించిన రామ భక్తులందరినీ కళ్యాణోత్సవానికి ఆహ్వానం పలకడం జరిగిందని పేర్కొ న్నారు. సేవా భారతి ఆధ్వర్యంలో గతంలో శ్రీ శ్రీనివాస కళ్యాణో త్సవం, శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వ హించడం అనేది జరుగుతుంది. అలాగే 21న శ్రీ అయోధ్య సీతారాముల కళ్యాణో త్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తాదులు అందరూ విచ్చేసి శ్రీ అయోధ్య రాముల కళ్యాణోత్స వాన్ని వీక్షించి శ్రీరాము నికి కృపకు కాగలరని కోరారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీ చాగంటి కోటేశ్వరావు ప్రవచనాలు కూడా ఉంటాయని, అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, ఈవో, శ్రీ సత్యసాయి ట్రస్ట్ చైర్మన్ రత్నాకర్, కదిరి పుర ప్రముఖు లందరూ పాల్గొని విజయ వంతం చేయా లని సేవా భారతి తరపున కోరారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి , కేశవ జి , సురేష్ , గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో

# సైకిల్ గుర్తుకు ఓటు వేయండి

## –గ్రామాల్లో పర్యటించిన జేసీ అస్మిత్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి నియోజకవర్గం లోని పెద్దవడుగూరు మండలం కాశేపల్లి గ్రామం నందు బాబు షూరిటీ భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జెసి అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. గ్రామంలో ఆయన పర్యటిస్తూ ప్రజలను ప్రతి ఒకరిని పలకరిస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలు సంతోషంగా ఉండాలన్న గ్రామాల అభివృద్ధి చెందాలన్న ప్రజా సమస్యల పరిష్కారం కావాలన్న ఒక చంద్రన్న తోనే సాధ్యమన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జేసీ అభిమానులు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సిద్ధం సభను జయప్రదం చేయండి

## – జడ్పీటీసీ అనంతరాజు –కన్వీనర్ నరసింహ రెడ్డి





రొళ్ల, మేజర్ న్యూస్ : రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమర శంఖారావంలో భాగంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదివారం రాప్తాడులో జరిగే సిద్ధం బహిరంగ సభకు పాల్గొంటున్నా నేపథ్యంలో రొళ్ల మండలం నుంచి అధిక సంఖ్యాకులు పాల్గొని విజయవంతం చేయాలని జడ్పీటీసీ అనంతరాజు, కన్వినర్ నరసింహ రెడ్డి సూచించారు . వైకాపా కుటుంబ సభ్యులు ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు, జెసిఎస్ ఇంచార్జు లు వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, సచివాలయం కన్వీనర్లు గృహ సారతులు, గ్రామ వాలంటీర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు భారీ ఎత్తున తరలి రావాలన్నారు. రొళ్ల నుంచి ప్రతి సచివాలయానికి రెండు వంతున 25 బస్సులు బయలు బయలు దేరుతున్నట్లు తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

తనకల్లు, మేజర్న్యూస్ : మండల కేంద్రానికి చెందిన తాపీ మేస్త్రీ పనిచేసుకొంటూ జీవనం సాగిస్తున్న శోభారాణి ప్రమాదవశాత్తు గాయపడింది. నిరుపేద కుటుంబం పడుతున్న ఇబ్బందులను టిడిపి నాయకులు పవన్కుమార్రెడ్డి దృష్టి తీసుకెళ్లింది. దీనితో స్పందించిన పవన్కుమార్రెడ్డి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించగా, ఆ మొత్తాన్ని శనివారం జియావుల్లా బాధిత శోభారాణికి అందజేశారు. తాము పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఆర్థిక సాయం అందించిన పవన్కుమార్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్రెడ్డి, శంకర్నాయుడు, భాస్కర, కదిరప్ప ఉన్నారు.



# రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసిన రఘువీరా.!

## - మంత్రి పెద్దిరెడ్డిపై విమర్శలు తగునా.?

## - రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి

మడకశిర మేజర్ న్యూస్ : సమైక్యాంధ్ర ఉద్యమ సమ యంలో రాష్ట్రం విచ్ఛిన్నమవుతుంటే అడ్డుకోవాల్సింది పోయి, కేవలం పదవి దాహం తోనే రాష్ట్రం విడిపోవడానికి ప్రధాన భూమికగా నిలిచన మీరా మంత్రిపెద్ది రెడ్డిని విమర్శించడం తగునా అని వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రాన్నిఅడ్డగోలుగా ,విచ్ఛిన్నం చేసి కాంగ్రెస్ ను చేజేతులా ప్రజల నుండి పార్టీ దూరం కావడానికి చేసుకున్న దానికి, మీ తప్పిదాన్ని కప్పిపుచ్చుకోనే యత్నంలో భాగంగా అకారణంగా మంత్రిని విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆది నుంచి వై యస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి వెన్నంటే అండగా వుండి, ఆపద సమయంలో ఆప్తుడిలా నిలిచి అండగా నిలిచింది పెద్దిరెడ్డి అయితే కేవలం రాజకీయ కక్షతో కుట్రకు తెరలేపింది మీరు కాదా ?'.కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కూడా పరిటాల కుటుంబంతో సన్నిహితంగా ఉంటూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నీరుగారిచ్చింది మీరు కాదా, అలాంటప్పుడు మంత్రి పెద్దిరెడ్డి



కాంగ్రెస్ పార్టీని ఖుని చేసారని ఆరోపించడం భావ్య మా ?అన్నారు. వైయస్ వల్ల రాజకీయంగా, లబ్ధి పొందిన మీరు ఆ కుటుంబ లోనే రాజకీయ కుట్రకు తెర లేపడం ఎంతవరకు సమంజసం అన్నారు. పథకం ప్రకారమే కేవలం కాంగ్రెస్ పార్టీ చంద్రబాబుతో చేతులు కలిపి వైసీపీని పరోక్షంగా దెబ్బతీయాలన్న కుటిలంలో భాగంగా చంద్రబాబుకు లబ్ధి చేకూర్చాలనే ప్రయత్నం తప్ప, పేదవాడి సంక్షేమాన్ని కాంక్షిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని నీరుగార్చడానికి చేస్తున్న ప్రయత్నాలు ప్రజలు విశ్వసించారన్నారు. వివిధ పార్టీల పొత్తు రాజకీయ కుట్రలను ప్రజలు గుర్తెరిగి జరుగబోవు ఎన్నికల కదనరంగంలో మరో సంక్షేమ పథకాలు ఆధ్యుడు, రథసారథి జగన్ కు అండగా నిలిచి మరోమారు వైకాపా పార్టీకి బ్యాలెట్ బటన్ నొక్కి అందలం ఎక్కించాలని హితవు పలికారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# నగరంలో ముస్లింల భారీ ర్యాలీ

## - సల్మాన్ అజహారీని విడుదల చేయాలని డిమాండ్

## - ముస్లింలు ఐక్యత చాటుతామని పిలుపు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : మౌలానా ముఫ్తీ సల్మాన్ అజహరిని విడుదల చేయాలంటూ నగరంలోని టవర్ క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ శ్రీకంఠం సర్కిల్ వరకు ముస్లిం మైనారీలు నగరంలో భారీ ర్యాలీని శనివారం ఉదయం నిర్వహించారు. కేవలం ఒక వర్గాన్ని అణచివేయాలనే ధోరణితో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు ను తప్పు పట్టారు. ముస్లింలు పెద్ద ఎత్తున ఐక్యత చాటాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. రాజ్యాంగ బద్ధంగా ప్రతి ఒక్కరికి వాక్ స్వాతంత్రం ఉందని రాజ్యాంగం కల్పిన హక్కు అని వారు కొనియాడారు. ఇతర మతాలను కించపరుస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఇలా శాంతియుతంగా తమ వ్యవహారాలను కొనసాగించే వారిపై కక్ష సాధింపు చర్యలు తీసుకోవడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లింలు అన్ని విధాలుగా ఐక్యతతో నడవాలని తమ మనుగడకు ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరుతో ముస్లిం మైనార్టీలు వెనుకబడి ఉన్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యతను తాము వ్యవహరిస్తున్న తీరుతో వెనుకంజ వేసేలా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మొహమ్మద్, ప్రభుత్వ ఖాజీ, నబి రసూల్, మూలాన వలియూల్లా, మైనార్టీ నాయకులు మసూద్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నియమావళిని అనుసరించి

# విధులు నిర్వర్తించాలి..

## - జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి తమ వంతు విధులు నిర్వర్తించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని దేవాంగ కళ్యాణ మండపంలో సాధారణ ఎన్నికలు 2024 లో భాగంగా అసెంబ్లీ స్థాయి నోడల్ అధికారులు , సెక్టోరియల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పాల్గొని వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు వారికి కేటాయించిన విధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల నిబంధనలు అనుసరించి జాగ్రత్తగా పని చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో తెలియజేసిన అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఎన్నికల కోసం అన్ని విధాల సన్నద్ధం కావాలన్నారు. ఇందులో భాగంగా ఈవీఎంలు ఏ విధంగా ఉపయోగించాలి, ఇతర అంశాలపై శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ పాల్గొన్నారు.

# వాహనదారులు, ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : భారీ గూడ్స్ వాహనాలు మినహా మిగితా అన్ని రకాల వాహనాలు, ప్యాసింజర్ వాహనాలు, అత్యవసర వాహనాలు యథావిధిగానే అనంతపురం మీదుగా హైవే-44 పై వెళ్లవచ్చు అని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపుకు సంబంధించి జిల్లా పోలీసు కార్యాలయం పేరున నిన్న ఒక ప్రెస్ నోట్ విడుదల చేశాము. సదరు ప్రెస్ నోట్ లో బెంగుళూరు నుండీ హైదరాబాద్ వెళ్లే వాహనాలను హైవేపై కాకుండా మామి ళ్లపల్లి దగ్గర మళ్లించి నూతిమడుగు, కళ్యాణదుర్గం, అనంతపురంల మీదుగా హైదరాబాద్ వెళ్లాలని... అదేవిధంగా హైదరాబాద్ నుండీ బెంగుళూరు వెళ్లే వాహనాలు అనంతపురం రూరల్ మండలం సోములదొడ్డి వద్ద మళ్లించి తడకలేరు, గుత్తిరోడ్డు, ఎన్టీఆర్ మార్గ్, నార్పల, బత్తలపల్లి, ధర్మవరం, ాామిళ్లపల్లిల మీదుగా వెళ్లాలని సూ చించాము. ఈ ఆంక్షలు కేవలం భారీ గూడ్స్ వాహనాలకు మాత్రమే వర్తిస్తాయన్నారు. మిగితా అన్ని రకాల వాహనాలు, అత్యవసర వాహ నాలు, ప్యాసింజర్ వాహనాలు యథావిధిగానే అనంతపురం మీదు గానే హైవే-44 పై వెళ్లవచ్చున్నారు. ప్రజలు, వాహనచోదకులు అసౌకర్యానికి గురికాకుండా ఆంక్షలు సవరించామని... పోలీసులతో సహకరించాలని ఆయన తెలియజేశారు.

# ముంపు బాధితులందరికీ న్యాయం చేస్తాం

## - ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్

**ముదిగుబ్బ ,మేజర్ న్యూస్:** చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం కారణంగా జీవనోపాధి కల్పించే సాగుభూ ములు, గ్రామాలు కోల్పోయి నిరాశ్రయు లుగా దుర్భర జీవనం సాగిస్తున్న ముంపు బాధితులకు ఊరట కల్పించే పరిహారం ఇంకా ఎప్పుడు అందిస్తారని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం మండల పరిధిలోని పెద్ద చిగుళ్ల రేవు, హు స్సేన్ పురం తదితర గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా శనివారం పరిటాల శ్రీరామ్ విస్తృతంగా పర్యటిం చారు. పలు గ్రామా లలో ప్రజలు ఆయ నకు ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయ నున్న సంక్షేమ పథకా లు, అభివృద్ధి కార్యక్ర మాలు, ఆ పథకాలు ద్వారా ఒక్కో కుటుం బానికి లభించే లబ్ధి గురించి ప్రజలకు ఇంటింటా తిరిగి వివ రించారు. ఈ సంద ర్భంగా పెద్దచేయు లరేవు తదితర గ్రామా లకు చెందిన చిత్రావతి రిజర్వాయర్ ముంపు బాధితులు తమకు నేటికీ ప్రభుత్వం పరిహా రం అందించలేదని, వారికి అనుకూలురైన కొద్దిమందికి మాత్రమే పరిహారం అందిం చారని, మిగిలిన వారికి నేటికి న్యాయం జరగకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని పరిటాల శ్రీరామ్ ఎదుట తమ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను కూడా విభజించి వారి అనుచరులకు మాత్రమే పరిహారం అందించడం అన్యా యమని బాధితులం దరికీ ఒకే సమయంలో పరిహారం అందించక వేధించడం తగదని ప్రభుత్వ వైఖ రిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు గుడ్ మార్నింగ్ కార్యక్రమం పేరిట గ్రామాలలో సంచరించే శాసనస భ్యునికి ముంపు గ్రామాల ప్రజలకు జరి గిన అన్యాయం కనిపించలేదా ?అని ప్రశ్నిం చారు. వీరికి న్యాయం చేయాలన్న ఆలోచన రాలేదా? అని ప్రశ్నిం చారు. తెలుగుదేశం పార్టీ అధికారానికి వచ్చిన వెంటనే బాధ్యతలకు న్యాయం చేస్తా మని, ఈ సందర్భంగా ఆయన బాధ్యతలకు హామీ ఇచ్చారు. వైకా పా నాయకులు చేపడు తున్న ఇసుక అక్రమ రవాణా కారణంగా మండల పరిధిలోని రహదారులన్నీ ధ్వంసం అయ్యాయని, తద్వారా ప్రజల రాకపో గాలకు తీవ్ర ఇబ్బం దులకు గురవుతు న్నారన్నారు. తట్టెడు



మట్టి వేయలేని ప్రభు త్వ నిర్వాకం, అక్ర సంపాదన వలన రహ దారులు, ఏటి పరిసర ప్రాంతాలలో భారీ ఎత్తున గోతులు కనిపిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా పెద్ద చిగుళ్ల రేవు గ్రామానికి చెందిన గుర్రప్ప, వెంకట శివ, మునయ్య, నాగభూషణ, నారాయణస్వామి, రవీంద్ర, యోగానంద్, సురేంద్ర, రాముడు, ఓబుల రాయుడు తోపాటు మరో 28 కుటుంబాలు పరిటాల శ్రీరామ్ నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని స్వీకరిం చారు. వీరికి పరిటాల శ్రీరామ్ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి రమేష్ బాబు, తు మ్మల సూరి, అశ్వత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సూర్య శేఖర రాజు, ఆనంద్, ఐటీడీపీ రాజు తదితరులు పాల్గొన్నారు.

### 23వేల మెగా డీఎస్సీ పోస్టు భర్తీ చేయకపోతే

# గద్దె దించడానికి నిరుద్యోగులు రెడీ..

**– ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి**

హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం పట్టణం అంబేద్కర్ సర్కిల్ లో శనివారం నాడు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మెగా డిఎస్సి విడుదల చేయాలని రీక్షలు తొక్కుకుంటూ, మూటలు మోస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 15 లక్షలకు పైగా నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తుంటే కేవలం 6,100 పోస్టులు మాత్రమే. భర్తీకి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం చేయడం డీఎస్సీ అభ్యర్థుల్లో తీవ్ర అసంతృప్తిని గురిచేసిందని జగన్ పై మండిపడ్డారు. 2019 ఎన్నికల ముందు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్ళగా నిరుద్యోగులకు ఆశ చూపించి మెగా దగా చేయడం దారుణమన్నారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అప్రెంటిస్ విధానం తీసుకువచ్చి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని డీఎస్సీ నోటిఫికేషన్ ప్రతి ఏడాదికి విడుదల చేస్తామని మెగా డీఎస్సీ ద్వారా 23వేల పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం సిగ్గచేటన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక గడచిన నాలుగున్నర సంవత్సర కాలంలో ఏ ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోగా నిరుద్యోగులు ఐదేళ్లగా తిరుగుతూ




హాస్టల్లో ఉంటూ డీఎస్సీ కోసం ఎదురుచూ స్తున్నారన్నారు. ఈ సమయంలో ఈ దగా డీఎస్సీ ద్వారా అభ్యర్థులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారని ,మెగా డీఎస్సీ ఇవ్వకపోతే జగన్ బటన్ నొక్కుతారు అని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులు రిటన్ బటన్ నొక్కడానికి కూడా రెడీగా ఉన్నారనీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. 23వేల మెగా డీఎస్సీ ఉద్యోగాలను భర్తీ చేయకపోతే నిన్ను గద్దెదించడానికి కూడా నిరుద్యోగులు వెనుకాడరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, నియోజకవర్గ అధ్యక్షుడు దేవరాజు, విద్యార్థి నాయకులు కలంధర్ , వేణుపాల్, పవన్, కార్తీక్ మూర్తి, వినీత్, మంజునాథ్, లిఖిత్, జితేంద్ర, తదితరుల పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా త్వరలోనే సుప్రీంకోర్టు తీర్పు

**–ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్జె ప్రకాష్ మాదిగ**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : 30 ఏళ్లుగా మాదిగలు ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణకు అనుకూల ంగా త్వరలోనే సుప్రీం కోర్టులో తీర్పు వెలువరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్జె ప్రకాష్ మాదిగ పేర్కొన్నారు. శనివారం ఆయన నగరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం జాతీయ స్థాయిలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడిగా తాను, జాతీయ కన్వీనర్ గిరిధర్ మాదిగలు మాత్రమే ఏపీ నుండి 2010లో సుప్రీంకోర్టులో ఇంప్లీడ్ అయ్యాయనని, ఈ కేసు 2020 వరకు కొనసాగిందన్నారు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ ఆయా రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చునని 2020లో తెలిపిందన్నారు. అయితే తీర్పు ఇంతవరకు వెలువరించలేదన్నారు. మరలా ఇప్పుడు సుప్రీంకోర్టు ధర్మాసానం గత డిసెంబర్లో ఎస్సీ సంఘాలతో అభిప్రాయాలను తీసుకుని తీర్పును రిజర్వ్ చేసిందన్నారు. ఎప్పుడైనా ఎస్సీ వర్గీకరణ పై తీర్పును సుప్రీంకోర్టు వెలువరించే అవకాశం ఉందన్నారు. ఒక వేళ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వస్తే రాష్ట్రంలో ఎన్నికలు దృష్ట్యా ప్రధాన వైసీపీ,టిడిపి పార్టీలో



వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ అయితే అధికారంలోకి వచ్చిన మూడు నెలలల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటిస్తాయో ఆ పార్టీలకే మాదిగలు మద్దతుగా నిలబడి పనిచేస్తారని ప్రకాష్ మాదిగ తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల చిప్పగిరి లక్ష్మినారాయణ, రాయలసీమ జిల్లాల ప్రతినిధి అక్కులప్ప, రాష్ట్ర కార్యదర్శి స్వామిదాస్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు గంధం శ్రీను, ఉమ్మడి జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్‌కుమర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల రవికుమర్, ఉరవకొండ తాలుకా అధ్యక్షులు చెన్నప్ప పాల్గొన్నారు.

## మెగా సప్లిమెంటరీ పరీక్షలు వెంటనే నిర్వహించాలి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్కేయూ పరిధిలోని డిగ్రీ కళాశాలలో 2016 సంవత్సరంలో డిగ్రీ జాయిన్ అయిన విద్యార్థులకు మెగా సప్లిమెంటరీ నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు రిజిస్టర్ లక్ష్మయ్యకి శనివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ మాట్లాడుతూ విద్యారం గంలో వచ్చిన అనేక మార్పుల కారణాల రీత్యా 2016 వ సంవత్సరంలో సెమిస్టర్ విధానాన్ని యూనివర్సిటీలో ప్రారంభిం చారనీ, యూనివర్సిటీ సిలబస్ మీద అవగాహన లేకపోవడం వల్ల డిగ్రీ చదువుతున్న విద్యార్థులు అధికంగా పెయిల్ అయ్యారన్నారు. దాదాపు 4600 మంది విద్యార్థులు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది అన్నారు. 2016 వ సంవత్సరం నుండి ఇప్పటివరకు డిగ్రీ , పీజీ జాయిన్ అయిన విద్యార్థులకు మెగా సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిం చాలని రిజిస్టర్ లక్ష్మయ్యకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి, సిద్దు, సహాయ కార్యదర్శి అశోక్, యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు శివారెడ్డి, వంశి, మోహన్, విజయ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మికి ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. పట్టణం లో పలు వీధుల్లో బ్యానర్లు కడుతూ స్కూల్ గొప్పలు చెబుతూ విద్యార్థుల విద్యార్థులు తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్నారన్నారు. అడ్మిషన్లు ఎవరు చేపట్టిన ప్రచారాలు పాల్పడిన చర్యలు తీసుకుంటున్నామని పలు జీ ఓ లో తెలియజేసినప్పటికీ ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ ఎక్కడ కూడా లెక్క చేయకుండా అడ్మిషన్లు చేస్తున్నారన్నారు. వాటిపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ అధికారులు వైఫల్యం చెందారని ధ్వజ మెత్తారు.చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల విద్యార్థి సం ఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, బి ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మూర్తి జనసేన జిల్లా కార్యదర్శి ముత్యాలు పాల్గొన్నారు.



## నేడు బ్రెయిన్ యోగాపై అవగాహన సదస్సు

ధర్మవరం మేజర్ న్యూస్ : పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్లో ఉన్న సాంస్కృతిక మండలిలో ఇంటర్నేషనల్ బ్రెయిన్ యోగా ట్రైనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు బ్రెయిన్ యోగా పైన అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సిద్ధసమాది యోగా గురువులు శ్రీధర్ గురూజీ గారు, యోగా శిక్షకులు సుంకు హరి, వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల ఏకాగ్రతను, జ్ఞాపకశక్తి ని పెంచుకోవడం, మెదడు సామర్థ్యాన్ని పెంచుకోవడం, ఓర్పు సహనంతో జీవించడం, చక్కటి శారీరక రక్షణ వ్యవస్థను బలోపేతం చేసుకోవడం, ముఖ్యంగా నైతిక విలువలను పెంచుకోవడం, పెద్దల మాట చక్కగా విని ఆచరించడం, శుచి, శుభ్రతను పాటించడం, వనరులను చక్కగా వినియోగించడం, పైన పేర్కొన్న లక్ష్యాలను సాధించడానికి ఒక మంచి వేదిక ద్వారా పరిష్కారాన్ని చూపై అంశాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ధర్మవరం మండలంలోని 3 నుంచి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు కూడా కార్యక్రమానికి హాజరుకాగలరని తెలిపారు.

## బాలోత్సవంలో సెయింట్ ఆన్స్ విద్యార్థులు ప్రతిభ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఇటీవల జరిగిన బాలోత్సవంలో సెయింట్స్ ఆన్స్ విద్యార్థులు ప్రతిభ కనిబరిచారు. అక్కడ నిర్వహించిన వివిధ పోటీల్లో పలువురు విద్యార్థులు మొదటి, ద్వితీయ, తృతీయస్థాయి స్థానాలు సాధించి బహుమతులు గెలుచుకున్నారు.



జాతీయ రంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక పాఠశాలలో ప్రిన్సిపల్ సిస్టర్ అనిలా బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించండి

పుట్టపర్తి మేజర్ న్యూస్: రాష్ట్రంలోని 15 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ల సమస్యలను పరిష్కరించాలని ఏపీ జేఏసీ సత్యసాయి తాలూకా సంఘం చైర్మన్ లింగ రామ్మోహన్ డిమాండ్ చేశారు. శనివారం సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట జేఏసీ ఆధ్వ ర్యంలో ఉద్యోగులు ఆందోళన నిర్వహిం



చారు. సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ నములు చేయాలని, అన్ని శాఖలలోని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ 70-75 సంవత్సరాల మధ్య వయసు ఉన్న వారికి పెన్షన్ అదనంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు. గత ఏడాది జులై నుంచి 12వ పిఆర్సి అమలు కావాల్సి ఉందని, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించే విషయంలో నేటికీ స్పష్టత రాలేదన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఉమ్మడి సమస్యల పరిష్కారం కొరకు తప్పనిసరి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీసి ఇచ్చి నేడు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఉద్యోగ సంఘం నేతలు ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ, నాగార్జున శెట్టి, ఎంఈఓ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కందికుంట సమక్షంలో టిడిపిలోకి చేరిక

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలంలోని ముత్యాల చెరువు గ్రామానికి చెందిన 50 కుటుంబాల వారు వైఎస్ఆర్సిపి ని వీడి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో టిడిపిలోకి చేరారు. ఎన్నికల సమీపిస్తున్న కొద్ది తెలుగు దేశం పార్టీలోకి వలసల పరంపర కొనసాగు తోంది. పార్టీలకు చేరిన నాయకులకు కందికుంట వెంకట ప్రసాద్ పార్టీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. పార్టీలకు చేరిన వారిలో జయ చంద్రారెడ్డి, శ్రీనివా సులు, నరసింహులు, బాబా ఫక్రుద్దీన్, శ్రీరాములు, క్రిష్టప్ప, లక్ష్మీదేవి, నరసమ్మ, సురేష్, లక్ష్మీదేవి, కే. లక్ష్మీదేవి, రాజశేఖర్, గంగన్న,హరి, రామ్ మోహన్, సుధీర్, లోకేష్,ఉత్తప్ప ఉన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొ న్నారు.



## ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని అశోక్ నగర్ కు చెందిన కే గంగాధర్ రావు అనే యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఎస్ ఆర్ ఐ టి కళాశాలలో బీటెక్ తొలి సంవత్సరం చదువుతున్న యువకుడు శుక్రవారం ఫలితాలు వెలబడ్డాయి. తొలి సెమిస్టర్ లో రెండు సబ్జెక్టుల ఫెయిల్ అవ్వడంతో మనస్థాపన చెందిన అతను ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# శాస్త్రీయ భారత దేశాన్ని నిర్మించుకుందాం : ఎస్కేయూ రిజిస్ట్రార్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మూఢనమ్మకాలు లేని,శాస్త్రీయ దృక్పథం కలిగిన భారతదేశాన్ని నిర్మించుకుందామని ఎస్కే యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎం.వి. లక్ష్మయ్య అన్నారు.జన విజ్ఞాన వేదిక రాష్ట్ర స్థాయి సైన్స్ కళా కళాయాత్ర కార్యక్రమం శనివారం కె ఎస్ ఎన్ ప్రభుత్వ మహిళా కళాశాలలో జన విజ్ఞాన వేదిక నగర గౌరవ అధ్యక్షురాలు డాక్టర్.పి.ప్రసూన అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో శాస్త్రీయ ఆలోచనలు ప్రోత్సహించేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.ఇలాంటివి ఇతర దేశాలలో లేవుని ఎందుకంటే అక్కడ మూఢనమ్మకాలు లేవు భారత దేశంలో మాత్రమే మూఢనమ్మకాలు ఉన్నాయి. కాబట్టి ప్రజలను చైతన్య పరచడానికి జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అవసరమని ఆయన తెలిపారు.సమాజంలోని ప్రజలలో ఉన్నటువంటి అశాస్త్రీయ భావాల వల్ల విద్యార్థినిలకు ఎవిషయంలోనూ స్వేచ్ఛ ఉండదని, గౌరవ అతిథి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ)జిల్లా కార్యదర్శి డాక్టర్.ఎల్.అభిషేక్ రెడ్డి అన్నారు కుటుంబాలలోని మూడు నమ్మకాల వల్ల మహిళలకు సర్జరీ తర్వాత పోషికాహారము లభించే ఆహారానికి దూరం పెట్టి ఎటువంటి పోషకాలు లేనటువంటి ఆహారాన్ని మహిళలకు ఇస్తున్నారని,దీనివల్ల వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.పెరుగు తినకూడదు అనేది మూఢనమ్మకని పెరుగు ద్వారానే కాల్షియం విరివిగా లభిస్తుందని అన్నారు.కావున మీరంతా ఇప్పటినుంచే శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.గేయానంద్ మాజీ ఎమ్మెల్సీ జెవివి రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర స్థాయి సైన్స్ కళాయాత్ర కన్వీనర్ త్రిమూర్తులు, మురళీధర్ విశ్రాంత అధ్యాపకులు రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి,జెవివి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటరామిరెడ్డి, లక్ష్మీనారాయణ,నగర అధ్యక్ష కార్యదర్శులు రామిరెడ్డి,వీరరాజు నాయకులు గాంగే నాయక్ లక్ష్మినారాయణ, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలవడానికి అవకాశం కల్పించాలి

**– రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత సంఘాలు డిమాండ్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం కురుగుంట పంచాయతీలో ఎమ్మార్పీఎస్ నాయకులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల విషయంలో వైసిపి నాయకులు, రియల్ ఎస్టేట్ పాటలతో కుమ్మక్కై బాధితులకు అన్యాయం చేస్తున్న ఆర్ ఐ ప్రతాప్ రెడ్డిని సస్పెండ్ చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు ప్రత్యేక అనుమతి రాప్తాడు సభలో అవకాశం కల్పించాలని శనివారం స్థానిక పెన్షనర్స్ భవన్ లో దళిత సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి జిల్లా ఎస్పీని నీ కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ , అనంతపురం పుట్టపర్తి జిల్లాల దళిత గిరిజన సమాఖ్య జిల్లా ,రాష్ట్ర నాయకులు బిసిఆర్. దాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న పెద్దన్న , ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఉమా మహేశ్వరమ్మ , ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే ,మాల మహానాడు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు అంబేడ్కర్ హక్కుల పోరాట సమితి ఎరుకుల గోవిందు, దళిత సంఘర్షణ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రాము నాయక్ , ఆల్ ఇండియా ప్రజా సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మన్య పాకుల మాధవ్ , పుట్టపర్తి జిల్లా ఇంఛార్జిలు గంగాధర్ ,శివ ,రామంజి ,రూరల్ అధ్యక్ష కార్యదర్శులు మలరాయుడు ,కుమార్ , మున్న, అప్రా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు ,రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పకడ్బందీ భద్రత ఏర్పాట్లు

## – ఎస్పీ మాధవ్‌రెడ్డి



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా రాప్తాడు పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో భాగంగా శ్రీ సత్య సాయి విమానాశ్రమంలో పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాట్లు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 18న ఆదివారం గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో సత్యసాయి విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం అక్కడి నుండి ప్రత్యేక హెలికాప్టర్లో రాప్తాడు కు వెళుతున్నారు.ఈ సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లను చేపట్టిందని ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని స్పందన కాన్ఫరెన్స్ హాల్లో ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం బందోబస్తుకు విచ్చేసిన డీఎస్పీ , సిఐ, ఎస్సై లకు బందోబస్తు పై ఎస్పీ , సీఎం సెక్యూరిటీ అధికారి పి ఎం ,రాజు, తోకలిసి దిశా నిర్దేశం చేశారు. సెక్టర్ ఇంచార్జ్ అధికారులకు బ్రీఫింగ్ చేసి పలు సూచనలు, సలహాలు జాగ్రతల గురించి తెలియజేశారు. పోలీసులు అప్రమత్తంగా ఉండి , పకడ్బందీ భద్రతో విధులు నిర్వహించాలన్నారు. కేటాయించిన విధులలో పూర్తి బాధ్యతలతో విధులు నిర్వహించాలనీ ఆదేశించారు.

సత్య సాయి , విమానాశ్రమంలో, శనివారం, ముఖ్యమంత్రి భద్రత సిబ్బందితో కలిసి ఎలిప్యాడ్, ప్రాంతాన్ని పరిశీలించారు.సమీపంలో , బ్యారికెడింగ్, పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ , ఇతర భద్రత ఏర్పాట్ల గురించి ఎస్పీ ఎస్వీ మాధవ రెడ్డి ఐపీఎస్ ఆరా తీశారు.సత్య సాయి విమానాశ్రయం చుట్టూ బందోబస్తు పకడ్బందీగా ఉండాలన్నారు. సత్య సాయి విమానాశ్రయం ప్రాంతాలతో పాటు, వై జంక్షన్ ధర్మశాల రామాలయం, కర్ణాటక నాగిపల్లి ,సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మామిళ్ళకుంట క్రాస్, గణేష్ సర్కిల్ ప్రాంతాలలో ఎక్కడెక్కడ బందోబస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. పోలీస్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు , , బాంబ్ స్క్వాడ్ బృందాలు, సెక్టర్ ఇంచార్జ్ అధికారులు , రూట్ బందోబస్తు ఆఫీసర్లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. ముఖ్యమంత్రి విమానాశ్రయం నుండి వెళ్లే వరకు పోలీస్ అధికారులకు కేటాయించిన పాయింట్లలో పూర్తిగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డీఎస్పీ విజయ్ కుమార్,డిఎస్పీలు, వాసుదేవన్, , కంజక్షన్, శ్రీనివాస రావు, , ఎస్బి సి ఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఎస్బి ఎస్సై ప్రదీప్ కుమార్ ,సిఐలు , ఆర్ ఐ లు , ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

**పటిష్ట భద్రత ఏర్పాట్లు..**

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా, డీఎస్పీలు 3, సిఐలు 16, ఎస్సైలు 19, ఏఎస్ఐలు/ హెడ్ కానిస్టేబుల్93, పోలీసులు 99, మహిళా పోలీసులు 9, హెూంగార్డ్స్ 69,మంది పుట్టపర్తి ప్రాంతంలో పోలీస్ సిబ్బందిని బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ధర్మవరం సబ్ డివిజన్లో, డీఎస్పీ లు 2,,, సిఐ లు 5, ఎస్సైలు ఏడుగురు, ఏ ఎస్సైలు / హెడ్ కానిస్టేబుల్ 63, పోలీసులు 83 మహిళా పోలీసులు ఆరుగురు, స్పెషల్ పార్టీ , ఏఆర్ బలగాలు ఏర్పాటు చేశారు.

# డీఈవో వరలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ వైయస్ఆర్‌టిఎఫ్ నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వరలక్ష్మినీ శనివారం ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె .ఓబులపతి , ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు సురేష్ కుమార్ ,అల్తాఫ్ హుస్సేన్ , ఆదినారాయణ స్వామి, వీరాంజనేయులు, త్యాగరాజు, నాగరాజు తదితరులు కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. డిఇఓ సానుకూలంగా స్పందించారు .

# నూతన డిఈఓకు శుభాకాంక్షలు తెలిపిన పిఆర్టియు నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బీ వరలక్ష్మినీ జిల్లా పి ఆర్ టి యు శాఖ ఆధ్వర్యంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్టియు రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి ,శివారెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు టి పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి తిమ్మారెడ్డి, జిల్లా నాయకులు రామమూర్తి, ఎల్లప్ప, వైసీ ప్రసాద్ రెడ్డి, రమణారెడ్డి ,వేమారెడ్డి ,శివశంకర్ రెడ్డి ,జయప్రకాష్, లక్ష్మీనారాయణ శ్రీధర్, రామ్మోహన్ రెడ్డి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తదితరులుడీఈవో కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో పి ఆర్ టి యు సంఘం సమస్యల పట్ల స్పందించే తీరు అధికారులకు సహకరించే విధానం పై డిఈఓతో చర్చించారు. డిఈఓ కూడా స్పందించి ఉపాధ్యాయులు అన్ని రకాల సమస్యలను శాంతియుతంగా తమ దృష్టికి తెస్తే తప్పకుండా పరిష్కరించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# డీఎస్సీలో నిరుద్యోగ వ్యాయామ ఉపాధ్యాయులకు అర్హత కల్పించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : 2023 డీఎస్సీలో పిఈటి కోర్సు చేసిన నిరుద్యో గు వ్యాయామ ఉపాధ్యాయు లకు అర్హత కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం గౌతమికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడు తూ విద్యా హక్కు చట్టంలో భాగంగా అప్పర్ ప్రైమరీ స్కూల్ లో డీఎస్సీ పి ఈటి ద్వారా పోస్టులు భర్తీచేయాలని కోరారు. నూతన విద్యా విధానం ప్రవేశపెట్టడంతో గతంలో ప్రభుత్వం 100 శాతం అప్గ్రేడేషన్ చేయడం వల్ల ప్రస్తుత ఖాళీలు కేవలం ఎస్ఏపీలుఇలకు మాత్రమే చూపడం ద్వారా యు.జి.డి.పి.ఎడ్ కోర్సు పూర్తి చేసిన 80 వేల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. వ్యాయామ విద్యకు దూరమవుతున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వచ్చే 2023 నోటిఫికేషన్ లో తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి మోహన్ కృష్ణ ,నిరుద్యోగు వ్యాయామ ఉపాధ్యాయుల అనంతపురం జిల్లా కన్వీనర్ అనిత ,కో కన్వీనర్ ఉమ మహేష్ ,మల్లేష్ ,అశోక్ ,ఏఐవైఎఫ్ నగర నాయకులు శ్రీకాంత్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# సిద్ధం సభ కోసం ప్రజలను ఇబ్బంది పెడతారా?



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడు లో జరిగే సిద్ధం సభ కోసం ఉమ్మిడి అనంతపురం జిల్లాలలో ప్రజాదరణ కరువై పక్కనే ఉన్న కర్నూలు ,కడప, చిత్తూరు జిల్లాల నుంచి వైసిపి నాయకులు ప్రజలను తరలిస్తున్నారని జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజాధనాన్ని సభల పేరుతో అడ్డగోలుగా ఖర్చు పెడుతూ రాష్ట్ర ప్రజలపై పెను భారాన్ని నేడుతున్నారు. ఇష్టం వచ్చినట్లు పిచ్చి పట్టిన సైకో లాగా రాష్ట్ర రహదారులతో పాటు జాతీయ రహదారులను కూడా దిగ్బంధం చేసి 10 కిలోమీటర్ల దూర ప్రయానాన్ని వంద కిలోమీటర్లు తిరిగి వచ్చేలా రహదారి మళ్లింపుల ద్వారా వాహనదారులు సామాన్య ప్రజానికం తీవ్ర ఇబ్బందులకు గురవుతారన్నారు.జగన్ రెడ్డి అధికారం అడ్డం పెట్టుకుని ఇష్టం వచ్చిన చందంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో విసిగి పోయిన ప్రజలు జగన్ రెడ్డిని ఇంటికి పంపించడానికి కూడా సంసిద్ధమై ఉన్నారని జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య ఘాటుగా హెచ్చరించారు.

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున ముందస్తు అరెస్ట్..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : 2019 ఎన్నికల సందర్భగా రాప్తాడు వేదికగాజిల్లా రైతాంగానికి, ప్రజానీకానికి ఇచ్చిన లక్ష ఎకరాలకు ఆయకట్టు కునీరు ఇస్తామని, హంద్రీనావా నీటి వాటా కోటా పెంపు, హెచ్ ఎల్ సి ఆధునీకరణ, సమాంతర కాలువ, సీజనల్ వారిగా నష్టపోయిన పంటలకు నష్టపరిహారఇచ్చి అదుకుంటామని వాగ్దానాలు చెప్పి నేటికీ అమలు పరచకుండా మరోసారి మోసగించడానికి సిద్ధం పేరు తో ఎన్నికల ప్రచారానికి వస్తున్న ముఖ్య మంత్రి జిల్లా ప్రజానీకానికి రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి . చిరుతల మల్లికార్జున డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి సిద్ధం కార్యక్రమానికి వస్తున్న సందర్భంగా ప్రశ్నిస్తారని చెప్పి నాయకులను ముందుస్తు అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. శనివారం అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జునను ముందుస్తు అరెస్టు నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు ప్రశ్నించే గొంతులను నొక్కి అబద్ధాలతో ముందుకు పోతున్నారని, ఒకవైపు కరెంటు కష్టాలుమరో వైపు కరువు కష్టాలు జిల్లా రైతాంగ నష్టపోతున్నారని రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వాలు ముందుకు రాలేదని అన్యాయాన్ని నిలదీసిప్రశ్నిస్తారని ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే నన్నారు,

## మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ పోస్టర్ ద్వారా యువతకు అవగాహన : సామకోటి

బుక్కపట్నం మేజర్ న్యూస్: బుక్కపట్నం మండలం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్" కార్యక్రమం ద్వారా యువతకు అవగాహన కల్పిస్తూ మీ అమూల్యమైన మొదటి ఓటును మాజీ ముఖ్యమంత్రి వర్యులు



నారా చంద్రబాబు నాయుడు ఓటు వేసి వేయించాలని తెలియజేస్తున్న శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అనంతరం ఈ సందర్భంగా స్థానికంగా శనివారం నాడు పత్రిక ముఖంగా వారు మాట్లాడుతూ... "మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్" పోస్టర్ రిలీజ్ చేశారు అనంతరం18 సంవత్సరాలు నిండి ఉన్న యువతి యువకులు మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్న యువతకు ఓటు పట్ల అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం రాబోయే సార్వత్రిక ఎన్నికలు ఏపీ ప్రజలకు మీ మొదటి ఓటు ఎంతో ముఖ్యమైనది విలువైనదని వారు తెలిపారు.రాష్ట్రంలో ఒక సైకోతో పోరాడుతున్నామని,రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరూ బాధ్యతాయుతంగా పోరాడాలని పిలుపునిచ్చారు.మొదటిసారి ఓటు వినియోగించు కునే 18 సంవత్సరాల" యువత" కోసం పుట్టపర్తి కేంద్రం లో టీడీపీ తరపున అవగాహన కార్యక్రమాలు చేపడతామని అలాగే ప్రజల ముందుకు వెళ్లి మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువత బాధ్యతగా ఆలోచించి ఓటు వినియోగించుకోవాలని సూచించారు. మన అందరి భవిష్యత్తు బాగుండాలంటే బాబు మళ్ళీ సీఎం కావాలని మీరు వేసే ఓటే మీ భవిష్యత్తును నిర్ణయిస్తుందని నూతన ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ భాష, తెలుగుదేశం పార్టీ రైతు సంఘం కార్యదర్శి సామకోటి ఈశ్వరయ్య,చెన్నప్ప, రమణ, జనార్ధన్,వెంకట్రాముడు,వాల్మీకి గంగాధర్, చెన్న కృష్ణ,గంగాద్రి,సూరప్ప,జయరాములు,రమేష్ తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదో తరగతి తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక చర్యలు

### – జిల్లా విద్యాశాఖ అధికారి బి. వరలక్ష్మి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వచ్చే నెల మార్చి 18 నుంచి జరిగే పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి బి.వరలక్ష్మి పేర్కొన్నారు. డీఈవో శనివారం మధ్యాహ్నం పరీక్షల ఏర్పాట్లుపైన, అనంత సంకల్పం అమలుపై ఏసి గోవింద నాయక్, డిసిఈబి సెక్రెటరీ పురుషోత్తం బాబు ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.అనంతపురం జిల్లాలో 40,067 మంది పదో తరగతి విద్యార్థులున్నారని, ఇందులో దాదాపు 11 వేల మంది ప్రైవేట్ పాఠశాలలవిద్యార్థులున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు అంతా పాస్ అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అనంత సంకల్పం పేరుతో ఉదయం, సాయంత్రం పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. అనంత సంకల్పం షెడ్యూల్ ప్రకారంగా అమలు చేస్తున్నారా? లేదా? అని పర్యవేక్షణ చేయడానికి డిప్యూటీ డీఈవోలతో కమిటీలు ఏర్పాటు



చేస్తున్నామన్నారు. మార్చి 18 నుంచి 142 సెంటర్లలో పదో తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని, ఈ పరీక్ష ప్రస్తుత సిలబస్లో జరగుతుందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి సిలబస్ మారుతుందని, ఈ విషయాన్ని ఫెయిల్ అయిన విద్యార్థులు గమనించాలన్నారు. ఈ విషయాన్ని హెచ్ఎంలు, టీచర్లు కూడా గమనించి ఫెయిల్ అయిన విద్యార్థులకు, వారి తల్లితండ్రులు తెలియజేయాలని డీఈవో ఆదేశించారు. పదో తరగతి పరీక్షలకు ఫీజు కట్టిన ప్రతి విద్యార్థి పరీక్షలకు హాజరు అయ్యేలా హెచ్ఎంలు, టీచర్లు, వారి తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ చర్యలు తీసుకోవాలని డీఈవో కోరారు.

## జూనియర్ నేషనల్ బాడిబిల్డింగ్ పోటీలకు కదిరి లోటస్ జిమ్ యువకుడు

### – అభినందనలు తెలిపిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

కదిరి, మేజర్ న్యూస్ : ఈ నెల 23 నుండి 25 వ తేదీ వరకు చెన్నైలో 14 వ మిస్టర్ ఇండి యా జూనియర్ నేష నల్ బాడిబిల్డింగ్ పోటీలకు షేక్ సాఖీభ్ ఎంపికైనట్లు జాతీయ బాడిబిల్డింగ్ కోచ్ సి.హెచ్. రాజు తెలి పారు. బాడీ బిల్డర్ సాఖిబ్, లోటస్ జిమ్ నిర్వాహకులు రమేష్ కి కదిరి టీడీపీ ఎమ్మె ల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్, టీడీపీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి శనివారం అభినందనలు తెలి పారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ నిర్వాహకులు రమేష్ గత ఐదు నెలల నుండి శిక్షణ ఇవ్వడం, సాకీవ్ కూడా శ్రమ పడడం వలన జాతీయ బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపీ కావడం హర్షనీ యమన్నారు.



తమిళ నాడు చెన్నైలోని 23 ,24 ,25 తేదీలలో జరి గే పోటీలలో పాల్గొని విజయం సాధించాల న్నారు. ఈ కార్యక్ర మంలో జిమ్ సభ్యులు శ్రీనాథ్ రెడ్డి, అలీ, ట్రైనర్ లక్కీ తదితరులు ఉన్నారు.